Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర. 4

ఆంధ్రపత్రిక

300118

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. WEDNESDAY, 31-5-1944 No. 52

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

రోమ్‌కు 16 మైళ్లలోపు మిత్రసేన
కేస్సల్‌రింగుకు అదనపుసేనల సహాయం:
వెల్లెట్రీ వీధులలో భీకరయుద్ధం

లండన్, మే 29.—అమెరికన్‌టాంకులు ఆల్బాన్‌కొండవరకు చేరిన వనీ, ఈ కొండలకు, రోమునగర పొలిమేరలకు మధ్య 16 మైళ్ల దూరంకూడా వుండదనీ మిత్రరాజ్యకార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది. ఈ విధంగా పురోగమించిన అమెరికన్‌టాంకులు జర్మన్ రక్షణలపై దెబ్బతీస్తున్నవని కూడా యుద్ధరంగంనుంచి వచ్చినవార్త ద్వారా తెలుస్తున్నది.

ఈక్వడార్‌లో విప్లవం

వందలకొలది మరణం:
టాంకుల దహారా

న్యూయార్క్, మే 29:
ఈక్వడార్‌లో ప్రజలూ, మిలిటరీకి మధ్య విప్లవం చెలరేగిందని క్విటో (ఈక్వడార్ రాజధాని) నుంచి వచ్చిన అసోసియేటెడ్‌ప్రెస్‌వార్త తెలియజేస్తున్నది.

ఈక్వడార్ మాజీ అధ్యక్షుడు పెడ్రో వెలాస్కో ఇబారా అనుచరులు ఈ విప్లవానికి నాయకత్వం వహించినట్లు తెలుస్తున్నది. పెడ్రో ఇబారా ప్రస్తుతం ప్రవాసంలో వున్నాడు.

ఈక్వడార్‌లోనే మరొక పట్టణమైన గ్వాయాక్విల్ వీధులలో టాంకులు, కవచశకటాలు పహారా వున్నవనీ, ఇక్కడ రాత్రి అంతా చెలరేగిన తిరుగుబాటులో వందలకొలది ప్రజలు మరణించారనీ, శవరక్షు తిరుగబాటును అణచివేయడమైనదనీ గ్వాయాక్విల్‌లోని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

రాజధాని క్విటోలోనూ, ఇతర ప్రాంతాలలోనూ విప్లవ పరిస్థితి ఏ విధంగా వున్నదో తెలియడం లేదు. 1942 మే 29వ తేదీన సరిగా రెండు సంవత్సరాల క్రితం ఈక్వడార్‌లో ఇదేవిధంగా విప్లవం ఒకటి చెలరేగింది. ఆనాటి విప్లవాన్ని జోస్ మేరియా వెలాస్కో ఇబారా లేవదీశాడు. అతడే 1939 లో కూడా తిరుగబాటు ప్రారంభించాడు కాని, ప్రయోజనం లేకపోయింది. అతడి సోదరుడు పెడ్రో వెలాస్కో ఇబారా 1942 తిరుగబాటులో ఒక ముఠాపై "రింగ్‌లీడర్"గా పనిచేశాడు.

కరాబిసెరీ రెజిమెంటు ఒకటి కొంతసేపు ప్రతిఘటించి, ఉదయం లొంగిపోయింది. ప్రస్తుతం అధ్యక్షుడుగా అరోయియో రియో పనిచేస్తున్నాడు. ఇతడి ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి మిలిటరీదళం నిన్నరాత్రి ప్రారంభించింది.

పంచమసైన్య దళాలు కాంపోలాన్ అనే పట్టణానికి దక్షిణంగా ఒకమైలు దూరంలోకి చేరినవనీ, కీటికీ రోమునగరానికి మధ్యదూరం 16 మైళ్లేనని కూడా తెలుస్తున్నది

ఏప్రిలియా ఖాళీ

ఆంజియో-ఆల్బనో రైలుమార్గంపై వున్న ఏప్రిలియాను (కాలోనెట్టో) జర్మనులు గతరాత్రి వదలిపోశారని జర్మనీ న్యూస్ ఏజెన్సీ మిలిటరీ విలేఖరి కార్లప్రాగ్నెర్ ప్రకటిస్తున్నాడు.

పంచమసైన్యానికి చెందిన అమెరికను దళాలు వెల్లెట్రీకి నైరుతిదిశగా చాలావరకు పురోగమించినవనీ, మరికొన్ని అమెరికను సేనలు, ఫ్రెంచి సేనలు ఉత్తరదిశగా రోమ్ రహదారి పైకి విజృంభిస్తున్నవనీ మిత్రకార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది.

లిరీ లోయలో అమెరికన్ సేనలు ప్రస్తుతం 400 టాంకులను ప్రయోగిస్తున్నవని కార్లప్రాగ్నెర్ పంపినవార్తను జర్మన్ రేడియో ప్రకటించింది.

వెల్లెట్రీ వీధులలో భీకరయుద్ధం

న్యూయార్కు రేడియో మే 30 వ తేదీన ఇలా ప్రకటించింది: "వెల్లెట్రీలో అమెరికన్ సేనలు ప్రవేశించినవి. పట్టణంలో ప్రస్తుతం ఇంటింటి వద్దా భయంకరమైన యుద్ధం జరుగుతున్నది. జర్మనులు ఘోరప్రతిఘటనను సాగిస్తున్నారు. పంచమసైన్యదళాలు ప్రతిగజం మేరకోసం తీవ్రంగా పోరాడవలసి వస్తున్నది."

ఇప్పుడు ఇటలీలో జరుగుతున్న యుద్ధంలో మూడు జర్మన్ దళాలు ఇంచుమించు నాశనమైనవని మిత్రరాజ్య అధికార ప్రకటనవల్ల తెలుస్తున్నది.

జర్మన్ ఎదురుదాడులు

అమెరికను సేనలు కాంపోలోనుకు దక్షిణంగా ఒకమైలు దూరంలో వున్నవనీ,

2 వ పేజీ చూడుడు

సహచరులను విడిపించనిదే గాంధిజీకి మనశ్శాంతిలేదు
జయకర్‌తో ప్యారీలాల్ రహస్యసమావేశం
గాంధిజీవద్దకు లీగ్ ప్రముఖుని రాయబారం



(స్వకీయ విలేఖరి)
బొంబాయి, మే 28:

జయకర్ గారితో రహస్యంగా గాంధిజీ కార్యదర్శి ప్యారీలాల్ సంభాషించినట్లు తెలియవచ్చింది. మలబార్ హిల్‌పై జయకర్ బంగళాకు జాహుల్లోని మహాత్ముని కుటీరానికి 10 మైళ్లకంటె ఎక్కువదూరం లేదు. జయకర్ గారు మోటార్ కారులో జాహుకు రావచ్చునుగాని, కాంగ్రెస్ వాదులు, జర్నలిస్టులు కనుపిస్తే ఆయన బడియపడతారు. వచ్చాడంటే, వీళ్లు కనబడకుండా వుండరు! ఇంతకూ గాంధిజీ ఏమి చెప్పిపంపిందీ, జయకర్ గారు దానిపై ఏమని అభిప్రాయం ప్రకటించిందీ మనకైతే తెలియదు.

ఐతే సంగతిసందర్భాలు నాలుగు తెలిసినవాళ్లు చెప్పేదేమిటంటే: క్విట్ ఇండియా ఆగస్టు తీర్మానాన్ని ఉపసంహరించుకో వలసిన అగత్యం ఏమీ యేర్పడలేదని గాంధిజీ భావిస్తున్నారు. అదీగాక కాంగ్రెసువర్కింగ్ కమిటీ సభ్యులు జైలులోనే వున్నంతసేపు వెలుపలి పరిస్థితులలో కలిగిన మార్పులను పరిశీలించడానికి వారికి అవకాశం లేకుండగా ఆగస్టు తీర్మానం ఉపసంహరణ అసలు సాధ్యంకాదనే మహాత్ముని అభిప్రాయమని వినికిడి.

జాతీయ ప్రభుత్వం

విధ్వంసకచర్యలు కాంగ్రెస్ తత్వానికి భిన్నమైనవనీ, రాష్ట్రాలలో కేంద్రంలో అన్ని పక్షములు కలిసి ముఖ్యంగా కాంగ్రెస్, ఇతర జాతీయ పక్షములు ప్రాబల్యం వహిస్తూ, ప్రభుత్వాలను ఏర్పాటు చేయవలెనని జయకర్ గారి అభిప్రాయమని అంటున్నారు. ఈ అభిప్రాయంతో గాంధిజీకి తగాదాలేదు. జయకర్ గారి ఒక్కరితోనేగాక ఇతరులతోనూ సంప్రదించి, వారికి తమ అభిప్రాయములను తెలియజేయవలెనని గాంధిజీ కోరిక.

ప్రభుత్వం కాంగ్రెస్‌తో నిమిత్తం లేదన్నట్లుగా వున్నది. ఎంతసేపటికి "మీరంతా ఏకీభవించి ఒక రాజ్యాంగ ప్రణాళికను సిద్ధంచేసి చూపించండి" అనే నినాదం తప్ప, మరోమాట లేదాయె! యుద్ధం అయ్యేంతవరకూ, ప్రభుత్వం పైఖరి ఇంతే అయితే, గాంధిజీ ఇదమిత్థమని ఏమీ చెప్పలేరు.

ముస్లిం ప్రముఖుని రాయబారం?

కాంగ్రెస్‌లో చాలకాలం వుండిన ప్రముఖ ముస్లింవ్యక్తి ఒకరు (ప్రస్తుతం ఈయన జిన్నాకు ఎక్కువ సామీప్యంలో వుంటారు) జుహులో గాంధిజీని సందర్శించి, హిందూ-ముస్లిం సమస్యను పరిష్కరించడానికి చాల ఆత్రుతను కన్పరిచినాడు - సామరస్యానికి ఇన్నాళ్లూ గాంధిజీ యే అడ్డుపడినట్లు.

ప్రస్తుత పరిస్థితి పరిశీలించగా, ఒక విషయం నిశ్చయమని తోస్తున్నది. త్వరలో కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యుల విడుదలజరిగే సూచనలు లేవు ఇతర కాంగ్రెసువాదు లందరిని ఒక్కసారిగా విడుదలచేసే సూచనకూడా ఏదిలేదని రూఢిగా తెలుస్తున్నది.

జిన్నాతో సంప్రదింపులు

జిన్నాతో సంప్రదింపు విషయమై గాంధిజీ ఈ విధంగా అభిప్రాయపడుతున్నాడని అంటున్నారు: "ఈదేశ భవిష్యత్తు విషయమై ప్రభుత్వ నిర్ణయం తెలియక మునుపే, ముస్లింలీగు నాయకుడగు జిన్నాతో హడావిడిగా సంప్రదించబోవడం కేవలం మృగతృష్ణవంటిది." గాంధిజీ మనసును ఇంకో ప్రశ్న కూడా బాధిస్తున్నదట. సూక్ష్మబుద్ధిగల ప్రతి భారతీయ రాజకీయవేత్త ఆ ప్రశ్నే వేస్తున్నాడు. ఒకవేళ జిన్నా సమాధానపడినప్పటికీ, హిందువులకు ముస్లిములకు సామరస్యాన్ని ప్రభుత్వం కుదరనిస్తుందా? మరవరినైనా లేవదీసి పానకంలో పుడకలు వేయించదా? ఇదే ఆ ప్రశ్న.

గాంధిజీ ఆరోగ్యం ఇప్పటికీ పూర్తిగా కుదటపడలేదు. ఆయన మందులు పుచ్చుకోరు. ఆయుర్వేద, యూనానీ, హోమియోపతి, అల్లోపతి ఏమందూ ఆయనపుచ్చుకోరు.

2 వ పేజీ చూడుడు

మహాత్ముడుమార్క్స్ కాపిటల్ పఠనం
రష్యాను గురించి చాలా గ్రంథాలు చదివారట

ఆగాఖాన్ భవనంలో కాలక్షేపం

బొంబాయి, మే 29:
ఆగాఖాన్ భవనంలో గాంధిజీ కార్ల్ మార్క్స్ విరచిత 'దాస్ కాపిటల్' గ్రంథాన్ని పఠించారని తెలుస్తున్నది. సోవియట్ రష్యాపై చాలా పుస్తకాలను నిర్బంధంలో వుండేగా మహాత్ముడు చదివారనికూడా తెలియవచ్చింది.

అంతర్జాతీయ పరిస్థితిని మహాత్మాగాంధి ఎప్పటికప్పుడు శ్రద్ధగా తెలుసుకుంటూనే వుండేరట. రష్యా సాధించిన మహత్తర విజయములకు మూలమైన శక్తి ఎట్టిదో దానిని గ్రహించవలెనని ఆయనకు ఆతృతకలిగిందట. 'మహాన్‌టు మాస్కో' చిత్రం, గాంధిజీ, అనారోగ్యస్థితిలో వున్నప్పటికీ వైస్రాయ్ సలహాసు విరుద్ధంగానే చూచాడూ అంటే రష్యాదేశాన్ని రష్యాప్రజలను రష్యానాయకులను రష్యా తత్వాన్ని అవగాహన చేసకోడానికి ఆయనకుగల శ్రద్ధకు అది నూచన.

ఇం. ప్రె. స.

బీహారులో మిత్రసేన

నైరృతిపసిఫిక్కు, మే 30:
బీహారులో మిత్రసేనలు కోస్తా సంట 6 మైళ్లు ముందుకు పోయినవి. జపానుసేన తీవ్రంగానే ప్రతిఘటించి పోరాడుతూ ఉన్నది

రాయలసీమ, ఆంధ్రరాష్ట్రం వేరువేరుకాదని గ్రహించాలి
హిందుపూర్‌లో ప్రముఖుల ప్రసంగాలు
విజయనగర సామ్రాజ్యవర్ధంతి ఉత్సవం

(స్వకీయ విలేఖరి)
హిందూపురము, మే 29:

నేటి పుదయం శ్రీ సేవామందిరములో ప్రత్యేకంగా నిర్మించబడిన పందిరిలో శ్రీ విజయనగర సామ్రాజ్య మహోత్సవము అత్యంత వైభవముతో ప్రారంభింపబడెను. విచ్చేసిన వారిలో ముఖ్యులు: శ్రీయుతులు కల్లూరి సుబ్బరావు, ఎ. యం. లింగన్న, శ్రీ రాజా సాని ఆర్. రాజారావు, శ్రీ ఎం. ఎస్. అశ్వత్థనారాయణ, శ్రీ జె. వి. అశ్వత్థనారాయణ, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ యం. గోవిందరెడ్డి, జొన్నలగడ్డ సత్యనారాయణ, గడియారం వేంకటశాస్త్రి (శివభారతకర్త), ప్రతాప గిరి రామమూర్తి, విద్వాన్ విశ్వం, పప్పూరి రామాచార్లు, యస్. చంద్రశేఖరం, సంగీతకళానిధి చింతలపల్లి

శ్రీ హరిసర్వోత్తమరావు



శ్రీ ఆనందకృష్ణ శర్మ

వెంకటరావు, తొగర్చేటి భాస్కరశాస్త్రి (అదవాని), పైడి లక్ష్మయ్య, వి. వి.

2 వ పేజీ చూడుడు

బొంబయి అగ్నిప్రమాద బాధితులకు పూర్తిభీమా పరిహారం
భీమాచేయనివారికి మూడు వంతుల నష్టం ప్రభుత్వం భరిస్తుంది

బొంబాయి, మే 30:
బొంబయి ప్రేలుడు అగ్నిప్రమాద బాధితులందరి భీమాపాలసీలపైకం పూర్తిగా చెల్లింపబడునుదని తెలియవచ్చింది. ఇదివరకు అనుకోవడంలో, కేంద్రప్రభుత్వం నూటికి 85 వంతులు ఇచ్చేటట్లు, మిగతా 15 వంతులు నష్టం పార్టీలే భరించవలసినట్లు ఏర్పాటు. ఇప్పటి ఏర్పాటు ప్రకారం కేంద్రప్రభుత్వం నూటికి 87 వంతులు ఇస్తుంది. కొనుగోలు భీమాకంపెనీలు భరిస్తాయి.

ఐతే, కంపెనీలు భరింపదలచిన ఈ కోటా క్లెయిమ్ పరిష్కారంలో అవాచారం కాకూడదనీ, యుద్ధప్రయత్నానికి తాము సహాయపడినట్లుగానే ఎంచగలెననీ భీమా కంపెనీలవారు స్పష్టంగా తెలియజేశారట

భీమాచేయని బాధితుల విషయంలో నష్టంలో మూడువంతులు ప్రభుత్వం భరిస్తుందనీ, ఒకవంతు పార్టీలు అచ్చుకోవలసి వుంటుందనీ తెలుస్తున్నది. ప్రభుత్వం క్లెయిమ్ కమిషనర్లను నియోగించబోతున్నది. ఈ ఉద్యోగులు క్లెయిమ్ పరిష్కారాలు చేస్తారు.

బొంబయి అగ్నిప్రమాదం: ఇటలీ యుద్ధఖైదీల సాయం

బొంబయి, మే 30:
ఇక్కడి ప్రేలుడు అగ్నిప్రమాదం మూలాన మీగులలో పడిన నానాకంగా శీని పుత్రపరచివేయడంలో పాల్గొనడానికి 1300 మంది యుద్ధఖైదీలు వచ్చారని తెలుస్తున్నది. వారుపనిలోకి స్వచ్ఛందంగానే వచ్చినట్లు తెలిసింది.

ఆస్ట్రేలియాలో భారత హైకమిషనరు

పూనా, మే 29:
రాబోవు సెప్టెంబరు మాసమున ఆస్ట్రేలియాలో భారతి హైకమిషనరు ఉద్యోగాన్ని స్వీకరించేందుకు సర్. ఆర్. పి. పరంజపైగారు జూలైనెలలో ఆస్ట్రేలియాకు వెళ్తారని తెలుస్తున్నది. అ. ప్రె.

గాంధిజీ మళ్లీ నిర్బంధం కోరుతాడా?
భారతకార్మిక ప్రతినిధుల సూచన
'ఒడంబడిక కుదిరే ఆశలేదు'

మాంట్రియల్, మే 29:
ఫిలడెల్ఫియాలోని అంతర్జాతీయ కార్మిక కార్యాలయంనుంచి తిరిగి బొంబయికి ప్రయాణమవుతూవున్న భారత కార్మిక ప్రతినిధులు నేడు (సోమవారం) మాంట్రియల్‌లో తటస్థమైనపుడు, భారతదేశపు రాజకీయ సమస్య పరిష్కారమయ్యే ఆశ కనిపించటం లేదన్నారు. గాంధిగారి వరకు నిర్బంధంలో వుండికూడా వారి ఆశయాలు నెరవేరనందున, తిరిగి మహాత్ముడు నిర్బంధం కోరుతాడని వీరికి ఇటీవలనే తెలియవచ్చిందట.

భారతదేశంలో అశాంతిపరిస్థితు లేర్పడినప్పటికీ కూడా భారతసర్వజనులన్నీ నూటికినూరుపాళ్లు యుద్ధప్రయత్నాన్ని బలపరుస్తున్నవన్నారు.

ప్రతినిధివర్గసభ్యులు, డా॥ పి. పిళ్ళై, జమ్నాదాసు మెహతా, డి ముల్లర్‌కర్ గార్లు.

ప్రపంచ ఆర్థికమహాసభ
భారత ప్రతినిధులు

బొంబయి, మే 30:
జులైనెల 1 వ తేదీ వాషింగ్టనులో జరుగబోవు ఆర్థికమహాసభకు భారతదేశం తరపున అధికార ప్రతినిధులుగా భారత ప్రభుత్వపు ఆర్థిక సభ్యుడు సర్. జైస్ మన్, సర్. థియుడర్ గ్రెగరీ, సర్. సి. డి. దేశముఖ్ (రిజర్వుబాంకు గవర్నరు)గా ఉన్నూ, అధికారేతర సభ్యులుగా ఏ. డి. శ్రాఫ్ (తాతాకంపెనీ) సర్. ఆర్. కె. షణ్ముఖంచెట్టిగార్లున్నూ నిర్ణయించబడినట్లు తెలుస్తున్నది. (ఆ. ప్రె.)

మణిపూర్‌కొండల్లో వర్షాలు
జిబ్రాల్టర్ కొండకై తీవ్రపోరాటం
మిట్కిలా-నాను మిత్రసేనలుపూర్తిగాచుట్టుముట్టినవి

సింహళం, మే 29: మణిపూర్ కొండలలో నంతత కుంభవృష్టి, జంటశిఖరాలజిబ్రాల్టర్ కొండపై తీవ్రపోరాటం, బిషణ్‌పూర్ ప్రాంతాన శత్రుదాడు తిరుగగొట్టడం, కొహిమా వుత్తరాన శత్రువు మళ్లీ దూసుకు రావటం, మిట్కినా ముట్టడి నాల్గువైపులా పూర్తి కావటం, మోగాంగ్ నైరృతిన రైలుమార్గాన్ని చిండిట్లు 5 రోజులు ఘోరరక్తపాతం జరిగాక వదలి వెళ్లటం, స్టిల్వెల్ మిట్కినా చూచిరావటం- ఇవీ ఇవాళ యుద్ధవిశేషాలు.

అగ్నేయ ఆసియా కమాండు ప్రకటన ఇల్లా చెబుతోంది. "మణిపూర్ కొండల్లో కుంభవృష్టి కురుస్తోంది. కొహిమా దక్షిణాన అరడుకొండవద్ద ప్రధమలక్ష్యాలు సులభంగా నిన్న మనసేనల వశమైనవిగాని తరువాత శత్రుఫిరంగులుపైకిపోనియ్యలేదు. దీనికితోడు వానగూడా సిద్ధమైంది అయినా మనం యుద్ధం ఆపలేదు. కొహిమా వుత్తర పొలిమేరలలోని నాగగ్రామంపై శత్రువుమళ్లీ ఒకదెబ్బ తీశాడుగానీ వెనక్కి తరుమగొట్టేశాం. వాతావరణం సరిలేకున్నా కొహిమాదక్షిణాన మనవిమానాలు పోయి శత్రుస్థావరాలపస కనుక్కొని వచ్చినయి.

బిషణ్‌పూర్ దక్షిణాన శత్రు తిరుగుదాడులను తిరుగగొట్టాం. పాలెల్ టామా రస్తా వుత్తరాన మనగస్తీ సేనల సంచారం హెచ్చుగావుంది. ఆరఖాన్ రంగాన, ఫిరంగుల మ్రోతలు, వేగువాళ్లు గస్తీ చర్యలుమాత్రం సాగుతున్నయి."

జిబ్రాల్టర్ కొండకై పోరాటం

ఒక భారతసేన పరిశీలకుడు ఇల్లా వ్రాస్తున్నాడు: ఇంఫాల్ మైదానం అంచుల్లో టామూర స్తా ప్రాంతాల వున్న జంటశిఖరాలే జిబ్రాల్టరు కొండకై శత్రువు దండెత్తివచ్చాడు. ఇక్కడ మనరక్షణలను భగ్నంచేయ్యజూచి భంగపడ్డాడు. మన ఫిరంగుల బారికి 200 మందిని బలిదేశాడు. మన రాజపుట్ యోధుల ముప్పేట నాలుగుకెట్టుసైన్యాన్ని తెచ్చాడు. మంచి పకడ్బందీగా వ్యూహం పన్నాడు ప్రచండంగా ఫిరంగుల గుప్పించాడు. నిన్న సంధ్యవేళ దెబ్బ ప్రారంభించాడు. అర్ధరాత్రివేళకు బాగా విజృంభించాడు. కొండ నొక పక్క పట్టుకున్నారు. శత్రుసైనికులు తరంగాలుగా వచ్చిపడ్డారు. చెదరిపోయిన మన సేనలు శత్రులనిరోధించి తిరుగుదాడి జరిపినయి. అకస్మాదయమయ్యే సరికి శత్రు వశమైన ప్రాంతాలపై "ఉదయ భానుని" పతాకం ఎగురుతోంది. శత్రుస్థావరాలపై గుండ్ల వర్షం మనం మాత్రం ఆపలేదు. మన శ్రాకకు తాళలేక ఉత్తర కొండల్లోకి పారిపోదామనుకుంటే శత్రువుకు అన్ని వైపుల మన ఫిరంగులు తారసిల్లినయి. రాజపుటు యోధులు మళ్ళీ ఇంకోసారి ప్రతాపాన్ని చవిచూపారు. ఇది ఇల్లా వుండగా ఇంకో ప్రక్కన వాడు "నా తడాకా చూసుకో" మన్నాడు. అక్కడ మన రక్షణ యోధులను వంటవాళ్ళు, పాకీవాళ్ళు సుమాస్తాలు అంతా కూడా మందుగుండు సామగ్రిని చేరవెయ్యటంలో తోడ్పడ్డారు. మధ్యాహ్నమయ్యేసరికి 10 వ గుర్ఖాదళం వచ్చి చేరింది. కొండపై ఫిరంగుల సెలకొల్పి మడమ తిప్పిన శత్రువులపై దండాడింది.

స్టిల్వెల్ సేనల స్థితి

అ. ప్రె. యుద్ధవిలేఖరి గోపాలన్ ఇల్లా తెలుపుతున్నాడు: మోగాంగ్ నైరృతిగ రైలుమార్గానికి వేసిన అడ్డును, 5 రోజులు ఘోర రక్తపాతం జరిగాక చిండిట్లు వదలుకొనిపోయారు. ఈ ప్రదేశం మాటూ వుత్తరాన. ఇక్కడ విమానాశ్రయంగూడా ఒకటి శత్రువశమైంది. మిత్రసేనలు ధైర్యంగ ఎదిరించినయి గాని గాలి మనకనుకూలం కాలేదు. ముట్టడిలో చిక్కిన మిత్రసేనకు సహాయంపోకుండా పెద్ద వానలు అడ్డుపడినయి. 5 వ రోజున ఉపసంహరించుకోక వేరే గతిలేకపోయింది. మోగాంగ్ దాకానూ, ఆపైకి గూడా రైలు మీద శత్రువు సప్లయిలు తెచ్చుకుంటే తెచ్చుకోవచ్చు. ఒక పట్టానికి చిండిట్లు అది సాధ్యపడనిస్తారా? స్టిల్వెల్ సేనలకుగూడా ఇది అంతదెబ్బ అవలేం. ఏమైనా మిట్కినా ముట్టడిస్థితి గూడా ఇంచుమల్ల మారదు. జగ్యాన్ నుంచి ఒక వైపునా సేన వెయ్యిగజాలు ముందుకుపోయింది. మరోవైపునుంచి ఇంకో సేన వస్తోంది.

భావిశాంతి రక్షణసంస్థ
బ్రిటన్, రష్యా, చైనాలతో సంప్రతించడానికి
అమెరికా కార్యదర్శి కార్డెల్ హల్ సంసిద్ధత

వాషింగటన్, మే 30:
భావి అంతర్జాతీయసంస్థ స్థాపనవిషయమై బ్రిటను, రష్యా, చైనాలతో సమాలోచనలు జరపడానికి తాను సంసిద్ధంగా వున్నానని అమెరికా విదేశాంగ మంత్రి కార్డెల్‌హల్ ప్రకటించాడు. యితడు ఇంకా ఇలాకూడా తెలియజేశాడు: —

"సెనెటులోని యుద్ధానంతర వ్యవహారాల సలహాసంఘంతో తొలిసమాలోచనలు పూర్తి అయినవి. ఈ సలహాసంఘంలో ఎనిమిదిమంది సెనెటర్లు సభ్యులు. భావిశాంతిరక్షణసంస్థ స్వరూపం విషయమై నేను వీరితో జరిపిన సంప్రతింపులు ఫలప్రదమైనవి. మాస్కోలో నాల్గురాజ్యాల ప్రతినిధుల సమావేశ నిర్ణయాలను అనుసరించీ, కొనాల్లీ తీర్మానాన్ని అనుసరించీ, ఈ దేశంలో జరిగిన తదితర ప్రకటనలను అనుసరించీ అంతర్జాతీయ శాంతిభద్రతల రక్షణసంస్థ ఏర్పడుతుంది. సెనెటర్లతో నా సమాలోచన ప్రోత్సాహకరంగానే పరిణమించింది కాబట్టి, రూజ్‌వెల్ట్ అంగీకారంతో ఇకనేను అంతర్జాతీయ శాంతిరక్షణసంస్థ విషయమై మూడు బ్రిటన్, రష్యా, చైనాలతో సంప్రతిస్తాను. తర్వాత ఇతర మిత్రరాజ్యాల అభిప్రాయాన్నికూడా తీసుకోవడమవుతుంది. ఉభయ రాజనయకులలోని రెండుపక్షాలనాయకులతోను, ఇతరులతోను కూడా మరికొంత చర్చ జరుపుతాను"

భావిశాంతి రక్షణసంస్థ విషయమై సమాలోచనలు జరపడానికి కార్డెల్‌హల్ ప్రముఖ మిత్రరాజ్య ప్రతినిధులకు ఆహ్వానాలను పంపవచ్చు.

వాషింగటను, మే 28:
జపానువారి యుద్ధవిమానాలతో పోరాడునప్పుడు అమెరికను పోరాటవిమానాలయందు రాకెట్ ఫిరంగులు అమర్చబడుచున్నవి. ఫిరంగిగుండు మరింత ఘాటీగా తారాచుక్కవలె పోవుచుండును. మంచు బలంతో స్వీయచలనంగల ఫిరంగిగుండ్లను ఆ ఫిరంగులు కాల్చును.

ఈక్వడార్ మంత్రివర్గం రాజీనామా

క్విటో, మే 30:
ఈక్వడార్ అధ్యక్షుడు అరోయో డెల్రియో, ఆయన మంత్రివర్గంలోని సభ్యులందరు తమ పదవులకు రాజీనామాలు ఇచ్చారు. అధ్యక్షుడు తన అధికారాన్ని ఉపాధ్యక్షుడైన ఫ్లాస్టోనవారో అల్లాండికి అప్పగించాడు ప్రస్తుతానికి అమెరికను రాయబార కార్యాలయంలో తలదాచుకొన్నాడు.

'అమెరికా ప్రభవెలుగుతున్నది'
ఇంగ్లండుకు తత్వవేత్త రస్సెల్ హెచ్చరిక

న్యూయార్క్, మే 29:
ప్రస్తుతం అమెరికా ప్రభ వెల్లుతున్నదనీ ఇంగ్లీషువారికి పూర్వం ఇతర దేశములయెడల వుండిన తృణీకారభావం పోలెననీ ఆంగ్లేయులను హెచ్చరిస్తూ సాటర్‌డే ఈవినింగ్ పోస్టులో ఆంగ్ల తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ ఒక వ్యాసం ప్రకటించాడు. ప్రస్తుతం రస్సెల్ అమెరికాలో నివసిస్తున్నాడు. అమెరికనులు, బ్రిటిషువారు స్నేహితులుగా వుండగలరా? అని ప్రశ్నించి, దానికి వివరంగా ఆ వ్యాసంలో ఆయన సమాధానమిచ్చాడు.

"సముద్రాధిపత్యం బ్రిటనుకు వున్నంతకాలం ఇతర జాతులను ఆంగ్లేయులు ద్వేషించేవారు. ఆ ద్వేషప్రకటన వల్లవడకుండా దాచివుంచడం ఎల్లప్పుడూ సాధ్యమయ్యేది కాదు. ఇప్పుడో, బ్రిటిషు నౌకాబలంకంటె అమెరికా నౌకాబలం చాల ఎక్కువైంది గనక, వాషింగ్‌టన్ ప్రస్తుతం ప్రపంచంలోనంతా ప్రభుత్వకేంద్రమైంది. న్యూయార్కునగరం ఆర్థికంగా ప్రపంచాని కంతా కేంద్రమైంది.

"200 ఏండ్లు బ్రిటిషువారి ఆధిపత్యం సాగింది. ఇకభవిష్యదుతేమకు రెండవస్థానమే దక్కిందని వారు గ్రహించవలెను. ఈ స్థానాన్ని వారు ఎంత సౌజన్యమనస్కులై పరిగ్రహిస్తే అంత మంచిది సముద్రాధిపత్యంతో బాటుగా, తలబిరుసుతనం ఆంగ్లేయులను వీడి అటాంటిక్ దాటి వెళ్లింది. ప్రస్తుతం ఇంగ్లాండుపట్ల అమెరికాకు చాల పక్షపాతం కలదు. ఈ సద్భావాన్ని గ్రహించి, ఉచితరీతిని ఇంగ్లాండు అమెరికాయెడల గూడా సద్భావప్రకటన గావించినట్లయితే, ఉభయదేశాలకు, మానవజాతికి శుభం చేకూరగలదు. ఉభయులం కలిసివుంటిమా, ప్రపంచాన్ని మన సమాన ఆదర్శప్రాప్తికి పరల్చవచ్చును. లేక మనలో మనకు గిట్టనివచ్చినా, మన ఆదర్శాలకు విరోధులైన శత్రుపక్షం వారికే విజయం లభ్యమవుతుంది."

కర్నూలు మునిసిపల్ చేర్మన్, రావుబహదూర్ జూటూరు రామయ్యశెట్టిగారి దత్తకుమారుడు చి॥ జూటూరు శేషపాణికి, నైజాం సంస్థానం, నారాయణపేట వాస్తవ్యులు సి. గోవిందప్పశెట్టిగారి కుమార్తె చి॥ ల॥ సౌ॥ పద్మమ్మను యిచ్చి వివాహ కల్లులో మే 11-వ తేదీన అతి వైభవముగా వివాహము జరిగెను. కొప్పరపు, యుద్యోగులు, ఉద్యోగేతరులు కర్నూలు నుండియు యితర జిల్లాల నుండియు వివాహమున కరుదెంచిరి.

WANTED

WANTED 300 CANDIDATES desirous of jobs in Railways. Monthly Scholarship & Uniform. Rail fare paid. Apply with stamp to:- The Superintendent, Railway Training School, Ambala City.

వేలం నోటీసు

శ్రీ విజయనగరం యెస్టేటు కోటిపల్లి ఠాణా మరత్తాఖురులంకలు వగైరా పాటలు శిస్తుకు జూను 7, 8, 9 తేదీలను కోటిపల్లి మకాంలో శ్రీ యెస్టేటు కలక్టరువారు బహిరంగముగా వేలం వేయుదురు. కౌవలయుభోగట్టాకు కోటిపల్లి ఠాణా అమీనుగారికి వ్రాయవలెను.

(Sd.) K. N. Anantharaman, I.C.S.,
Estate Collector,
Vizianagaram.

ప్రకటన

బెజవాడ బీకల నిమిత్తం పెట్టిన చౌకధరల బియ్యం డిపోలకు వర్తకుల వద్దనుండి కరువుపన్ను వసూలుచేయుచుండిరి. 15-5-44 తేదిన బెజవాడ సుంకలెక్టరు బార్సను ఐ. సి. ఎస్. దొరవారి అధ్యక్షతన గ్రెయిన్ డిపోస్ కమిటీవారు సమావేశమై 1-6-44 తేదినుండి బెజవాడలోని వర్తకులు ఎవరున్నూ ఈ కరువుపన్ను వసూలుచేయరాదని తీర్మానించిరి. గనుక బెజవాడలోని వర్తకులు ఎవరు 1-6-44 తేది కరువుపన్ను వసూలుచేయరాదనియు వారివద్ద నిల్వవున్న బాకీ వెంటనే ఈ కమిటీవారికి ఇచ్చివేయవలె ననియు కోరుచున్నారు.

బెజవాడ, 28-5-44. } గాదిరాజు వెంకటేశ్వరరావు, కార్యదర్శి, డెలిగేటు.

నోటీసు

డిపార్టుమెంట్ ఆఫ్ యిండస్ట్రీస్ అండ్ కామర్స్

1943 మద్రాసు సిల్కు కంట్రోలు ఆర్డరు క్లాజు 3 (VII) క్రింద నోటీసు.

కొల్లెగల్, గవర్నమెంట్ సెంట్రల్ సిల్కు డిపోలో నున్న ముడిపట్టు 3-6-44 తేదీనాడును దరిమిలా రోజుల లోను పగలు 12 గం॥ లకు ప్రారంభించి, బహిరంగ వేలములో అమ్మబడును. వేలము షరతులు అమ్మకమునకు రోరకు ముడిపట్టు మొత్తము, కొల్లెగల్ సెరికల్చరల్ యిన్స్పెక్టరుగారినుండి తెలిసికొనవచ్చును.

A. KHALEELI, Controller.
(Director of Industries & Commerce) Madras.

నోటీసు

తూర్పు గోదావరిజిల్లా మేనేజిమెంటులో వున్న రామచంద్రపురము తేనపలు సబ్రిజిస్ట్రారు ఆఫీసు పరిధిలోని గ్రామంలో భూములు 1354 సంవత్సరం 1358 ఆర్థికము జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు లేక వారి అధికారముపొందిన మరి ఒకరిచే గాని 15-6-44 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు రామచంద్రపురం లోకలుఫండు ఆఫీసులో వేలం వేయబడును. వేలంషరతులు భూమివివరములు జిల్లాబోర్డు ఆఫీసులోగాని లేక రామచంద్రపురం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులోగాని తెలిసికొనవచ్చును. గోదావరి జిల్లా కలెక్టరు 21-8-44 తేదీ నోటిఫికేషనులోనూ సదరు షరతులు ప్రచురింపబడియున్నవి.

(Sd.) B. B. SARVARAYUDU,
President, Dist. Bd. E. Godavari.

గంటల పంచాంగం

తారణ సం॥ జ్యేష్ఠ శు॥ నవమి
1944 సం॥ మే 31 బుధవారం
బు॥ నక్ష రా 8 9 ఉత్తర తె 6-25 వర్జ్యం ప 11-49 మొ 1-34 కు.
శు॥ దశమి జూన్ 1 గురువారం
సు॥ దశమి రా 10 2 పూర్తి వర్జ్యం ప 3-39 మొ 5-24 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ జ్యేష్ఠ శు॥ నవమి
బుధవారము

నైజాం ఆంధ్రమహాసభ

భువనగిరియందు సమావేశమైన పదునొకండవ, నైజాం ఆంధ్రమహాసభ, నైజాము నందలి ఆంధ్రోద్యమచరిత్రమున క్రొత్త పథమును త్రొక్కిన దని చెప్పక తప్పదు. ఇంతవరకును నైజాం ఆంధ్రమహాసభ నిర్మాణము నందును, లక్ష్యమునందును గూడ ఆంధ్రదేశమునందలి ఆంధ్రమహాసభనే యనుకరించుచున్నది. ఆ సభకు, భిన్నరాజకీయపక్షములతో గాని, కుల మతకక్షులతో గాని ఏ విధ మగు ప్రసక్తియును లేదు. సంకుచిత మగు నీ విభేదములకతీతమై, ప్రతి ఆంధ్రుని అభ్యుదయము కొరకును కృషి సల్పుటయే పరమలక్ష్యముగ నిడుకొని, ఆంధ్రజనాసీకమంతకునుమాతృసంస్థయై వెలయుచున్నది. అట్టి సమష్టి సంస్థను నేడొక "పక్షము" వారు ఆక్రమించుటయు, దాని నా పక్షమువారు తమ స్వకార్యకలాపముల కుపయోగించుకొనుచుండిరను భావముచే, ఆ పక్షమునకు చెందని అన్యవర్గముల ఆంధ్రులు ఆ మహాసభ నుండి వైదొలగి, 'తటస్థముగ' నుండవలసి వచ్చుటయు శోచనీయము.

ఆంధ్రదేశమునందలి ఆంధ్రుల స్థితికంటె, నైజాముసందలి ఆంధ్రప్రజల స్థితి అనేకవిషయములలో కడుహీనముగ నున్నది. నైజాము రాష్ట్రవిస్తీర్ణములో తెలంగాణా సగభాగమువరకు ఆక్రమించి యున్నది. జానాభాయందు నూటికి 48 వంతులు తెలుగువారు. అయినను ప్రభుత్వ పరిపాలకవర్గములందు ఆంధ్రులకు గల ప్రాముఖ్యము గాని, పలుకుబడి గాని శూన్యము. విద్యాప్రచారము నందును, ఆర్థికముగను అసలు నైజాము రాష్ట్రమే వెనుకబడియున్నది. అందును తెలంగాణా ప్రాంతపు స్థితి, నైజామునందలి ఇతర ప్రాంతములకంటె గూడ కడు హీనము. సంస్థానమునందవుడు అమలునందున్న రాజ్యాంగ నిర్మాణముక్రింద పాఠశాలలలో పిల్లలకు మాతృభాషద్వారా విద్య గరపుకొనుటకు అనుమతి సంపాదించుటకూడ ఎంత దుస్సాధ్యముగ నున్నదో, ఎవరికిగాని తెలియని విషయము గారు. మహాసభ కర్తవ్యతవహించిన శ్రీ రావి నారాయణరెడ్డిగారు అంగీకరించినట్లు "ఈ సమస్యలన్నిటిని ఏ ఒక రాజకీయపక్షమునను సాధింపజాలు ననుట సాహసము". ఇట్టి స్థితిలో, నైజామునందలి ఆంధ్రులు విభేదములకు తావొసగక, ఏకముఖముగ కృషి సల్పుటెంత అవసరమో వేరుగ జెప్పనక్కరలేదు.

శ్రీ నారాయణరెడ్డిగారు తమ యుపన్యాసాంతమున, ఆంధ్రమహాసభ "ఆంధ్రుల సమష్టి వేదిక" అని అంగీకరించుచు, ప్రస్తుతము ఆంధ్రమహాసభనుండి వేరుపడి తటస్థముగనున్న జాతీయవాదమిత్రులను, మహాసభయందు బాధ్యతగల స్థానములు నంగీకరింపవలెననీ 'సుహృదయముతో ఆహ్వానించు' టెంతయు సంతసదాయకము. కాని వారి ప్రసంగమునందలి ఇతరభాగములు ఆ యాహ్వానము నంగీకరించుట ఇతరుల కెంతవరకు సులభసాధ్యముగ నొనర్చునో చెప్పుట కష్టము. ఆంధ్రమహాసభ ఆంధ్రులసమష్టి అభ్యుదయ సాధక మగు సమస్యకొరకు మాత్రమే కృషి సల్పనలెను. అపుడే, ప్రతి ఆంధ్రుడును ఏ విధ మగు 'అరమర'యు లేక, ఆంధ్రమహాసభ వేదికను చేరగలడు. వర్గవిభేదములకును, పాక్షికప్రచారములకును ఈ సంస్థ నుపయోగించగూడదు. ఆంధ్రదేశము నందలి భిన్నవర్గములు రాజకీయపక్షములును తమ ప్రత్యేక కార్యక్రమముల సాధించుకొనుటకు ప్రత్యేకసంస్థల నెలకొల్పుకొని పని చేయుచున్నవి. వానిలో నేదియు తమ ప్రత్యేకకార్యవిధానములకొరకు ఆంధ్రమహాసభా వేదిక నుపయోగించుకొనుట లేదు. అందు చేతనే ఆంధ్రమహాసభను అన్ని పక్షములవారును మాతృసంస్థగ పరిగణించి గౌరవించుచున్నారు. అటులనే, నైజాం ఆంధ్రులు గూడ పాక్షికవిభేదముల దరిచేరనీయక, మహాసభను నిజమగు "సమష్టి వేదిక"గ గౌరవించి నైజాం ఆంధ్రాభ్యుదయమును సాధించుటకు సంపూర్ణయిక్యతతో కృషి సల్పెద రని ఆశించెదము.

యుద్ధబుణాల కోసం నిర్బంధం కూడదు

నెహన్నుజడ్జీ తీర్పు

ఫైజాబాదు, మే 29:

రెవిన్యూ అధికారులున్నూ సూపరువైజరున్నూ యుద్ధబుణం కోసం గ్రామస్థుల వద్ద పైకం వసూలు చేయడానికి ఒక గ్రామం వెళ్ళారు.

(1) శ్రీ వాళ్, (2) రాందాబారీ, (3) భగవతీప్రసాద్ అనే ముగ్గురున్నూ యుద్ధబుణానికి పైకం యివ్వజాలమని నిరాకరించారు. మీరుమిక్కిలి ఆ రెవిన్యూ అధికారుల పైబడి దౌర్జన్యం చేశారట. వారు తమమీద బలి కొట్టిరని రెవిన్యూ అధికారులు చార్జీ దాఖలుచేశారు. సుల్తాన్‌పూరు మేజస్ట్రేటు వారికి ముగ్గురికి 1 సం॥ కఠినశిక్ష ఒక్కొక్కరికి రూ॥ 800 జరిమానా ఇండియా డిఫెన్సు రూల్సుక్రింద విధించాడు. శిక్షితులు ముగ్గురు అప్పీలు చేశారు. ఫైజాబాదు సెషన్సుజడ్జీ విచారణచేసి ముగ్గురికి శిక్ష రద్దు చేసి, యీ క్రిందితీర్పు చెప్పాడు.

యుద్ధబుణం అనేది ప్రజలు తమ యిష్టపూర్వకంగా యివ్వవలసిందేగాని, నిర్బంధించి బెదరించి వసూలు చేయవలసిందికాదు. కాని యుద్ధబుణాలు యివ్వ నిరాకరించినవారిమీద ప్రాసిక్యూషనులు చేయబడుననే అభిప్రాయం కలిగించకూడదు. అట్టి దురభిప్రాయం కలుగకుండా అధికారులు శ్రద్ధవహించాలి.

తాలూకు దార్లయిక్కట్లు:

మహాత్ముని మధ్యవర్తిత్వం

రాజకోట, మే 29:

తాలూకుదార్ల జప్తు వ్యవహారాల విషయములో తాలూకుదార్ల పక్షమునకేంద్రమండలి వహించి పనిచేయు ననగా నేంద్రమండలి అధ్యక్షులగు భోపాలు నవాబుగారు తెలియజేశారు. తాలూకుదార్ల వ్యవహారములో గాంధిమహాత్ముడు మధ్యవర్తిత్వము వహించునని ఒకవార్త ప్రబలియున్నది. కాని ప్రబలకున్నూ తాలూకు దారులకున్నూ మధ్య సంప్రతింపుల ఒడంబడికలు ఏమిన్నీ ఏర్పడ్డట్లు కనుపించకపోయినప్పుడు గాంధిమహాత్ముడు ముందుగా యుద్ధం కలుగకుండా చేసికొనడం సందేహాస్పదం.

పసిఫిక్కు సముద్రంలో అమెరికను తంత్రం

జపానులుమాకాగ్ధరుగారి సంకల్పము

నైరృతి పసిఫిక్కు, మే 29:

న్యూగినీ దీవిలో జయించవలసిన ఆయువు పట్టులన్నియు మిత్రసేనలు జయించినవి. కనుక నైరృతి పసిఫిక్కులో ప్రస్తుతము యుద్ధసంచలనం లేకుండా ప్రశాంతంగా ఉంది. మాకార్థరు సేనాని తన సేనలను తిరిగి కొత్తపటాలములతో సమీకరణం చేసికొనుచున్నాడు. ఈ పర్యాయం సేనలను చాలా వృద్ధిచేస్తున్నాడు.

ఇక ముందు అమెరికను సేనల యుద్ధ కార్యక్రమము ఏమనగా:—

ముస్మందుగా ఫిలిప్పయిను దీవుల మీద కుదండెత్తి ఆదీవులను తిరిగి ఆక్రమించుకొనవలెను. అటుపిమ్మట డచ్చి యీస్టు ఇండీసు దీవులను ఆక్రమించుకోవాలి. బర్మామీదుగా హంటు బాటెనుగారు ముందుకు చొచ్చుకొని వచ్చినయెడల రెండు వైపులనుండియు మిత్రసేనలు డచ్చి యీస్టుఇండీసు దీవులను ఆక్రమించగల కీతిగా కత్తెర వ్యూహములో శత్రువు చిక్కుకొని లొంగిపోగలడు.

ఇటలీ యుద్ధం

1 వ పేజీ తరువాయి

బ్రిటిషుసేనలు ఏప్రిలియా ఫ్యాక్టరీ ప్రాంతాన్ని వశపరుచుకున్నవని మిత్రరాజ్యకార్యాలయ ప్రకటన తెలుపుతున్నది. అట్టి నాకుబాయవ్యూహముగా జర్మనుసేనల ఎదురుదాడులు తరిమివేయబడినవి. వెల్లెట్రీకి, లానూవియోకు ఆగ్నేయంగా జర్మనులు జ్వాలాప్రయోగ యంత్రాలను ఉపయోగించారు.

కెస్సెల్‌రింగ్ విశ్వప్రయత్నం

ఆంకియో - ఆల్బనో రోడ్డును మిత్రసేనలు నరికివేసినవి. మిత్రసేనల పురోగమనాన్ని అరికట్టడానికి మార్షల్ కెస్సెల్‌రింగ్ విస్తారంగా ఆదనపు బలాలను ప్రయోగించాడు. జర్మన్ హైకమాండ్ డెన్మార్కునుంచి పైతంబకపైనికదళాన్ని ఇటలీయుద్ధరంగానికి పంపుతున్నట్లు తెలుస్తున్నది.

లీప్‌హెడ్ రంగంలోని బ్రిటిషు, అమెరికను సేనలు రోమ్ ముంగిట వున్న వెల్లెట్రీ - వాల్మంటోను శ్రేణిలో గండ్లు కొట్టినవని ఇటలీరంగంనుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. కొస్తామార్గంపైగా పురోగమిస్తున్న అమెరికన అగ్రదళాలు కాంపోలోనుకు 1 మైలు దూరంలోకిచేరగలిగినవి. కొంపోలోనుకు, రోమునకు మధ్యదూరం 16 మైళ్లే. ఆల్బాను కొండల దక్షిణపు అంచును చేరిన మిత్రసేనలు, ఈ ప్రాంతంలోని జర్మనుసేనలకు, కెస్సెల్‌రింగ్ దళము సైన్యానికి మధ్యవున్న మార్గాన్ని నరికివేసినవి. కెస్సెల్‌రింగ్ దళము సైన్యం రోమ్ రస్తాకు దిగువగా వున్న లిరిమెకొండల ఇరుకుమార్గంలోకి క్రమేపి తిరోగమిస్తున్నది.

అష్టమ సైన్యంలోని అమెరికన్, ఫ్రెంచి దళాలు శత్రు నిశ్శేష కార్యక్రమాన్ని సాగిస్తు రోమ్ రహదారిపైపు పురోగమిస్తున్నవి.

మార్షల్ కెస్సెల్‌రింగ్ ప్రస్తుతం రెండు లక్ష్యాలతో పోరాటం సాగిస్తున్నాడు. ఒకటి: వాల్మంటోన్-వెల్లెట్రీ శ్రేణిని భేదిస్తూ పురోగమిస్తున్న మిత్రసేనల నిజృంభణను అరికట్టడం. రెండు: ఎన్నో ఎన్నులైనా వేసి, ఎన్నికుతంత్రాలైనా పన్ని, జర్మన్ దళము సైన్యం మిత్రసేనల చక్రబంధంలో చిక్కకుపోకుండా చూడడం.

15,000 మంది ఖైదీలు

మే 11 వ తేదీ మొదలు ఇప్పటివరకు 15,000 మంది శత్రుసైనికులు ఖయిదీలుగా చిక్కారు.

వాల్మాంటోన్-లనూవియో రంగంలో జర్మనులు టాంకులుసైతం ప్రయోగించి తీవ్రమైన ఎదురుదాడులు జరుపుతున్నారు. పెర్గ్మెనెటా, బాసిలూనో పట్టణాలలో శత్రువును లందరినీ తుడిచివేశారు. అష్టమ సైన్యం రొకాసెక్కాకు వాయవ్యంగా పురోగమించి శాంటోపడ్రీ, మాంటోఫికియో పట్టణాలను చుట్టుముట్టింది.

జెనీనోపట్టణాన్ని ప్రజలు మెక్కాయాత్రపై వెళ్లినట్లుగా వెళ్లి చూస్తున్నారని భారతీయ పత్రికలపుడు వ్రాస్తున్నాడు.

మిత్రరాజ్య భారీబాంబర్ విమానాలు వెనోవాపద్దవున్న శత్రుతేలు స్థానంపైనా, వల్సెలీపద్దవున్న రైల్వే కర్మాగారాలపైనా దాడులు జరిపినవి. మీడియం బాంబర్లు శాన్ వైఫానుపైహూడా దాడిచేసినవి. మే 28 వ తేదీన ఆంజియోకు ఉత్తరంగా వున్న శత్రుఖిరంగిస్థానాలపై మిత్రసేనలు కాల్పులు జరిపినవి.

హిందుపూర్ సభలు

1 వ పేజీ తరువాయి

శర్మ వెంకటరావు, మున్నగు పలువురు కవి, పండితులు హాజరై యుండిరి. మహోత్సవము అత్యంత వైభవంగా జరుగవలెనని కోరుతూ ఈ క్రిందివారు సందేశాలను పంపినారు. శ్రీయుతులు వనం శంకరశర్మ కవి, డి. ప్రసాదరావు, యం. వి. పాపన్న గుప్త, బి. వి. కృష్ణారావు, డా॥ డి. పి విశ్వనాథరావు మున్నగువారు.

సభా ప్రారంభము

శ్రీమతి చేకుమల్ల సుభద్రాంబగారి వీణాగానముతోను, శ్రీ కాశీ కృష్ణమూర్తిగారి ప్రార్థనా పద్యములతోడను సభ ప్రారంభింపబడెను. శ్రీ కల్లూరి సుబ్బరావుగారు యెల్లరను ఆహ్వానించిరి.

శ్రీ యం. గోవిందరెడ్డిగారు, ఈమహోత్సవము సేవామందిరమున జరుగుట చాలా ముదావహ మనియు, విజయనగరరాజుల గత వైభవాన్ని మనకు జ్ఞప్తికి తెచ్చేందుకు ఇచట ఈ కవిపండితులు సమావేశమైనారనియు వారిని మహోత్సవం జయప్రదమొనర్చుకు ఆహ్వానిస్తున్నామనిరి.

ఆహ్వానసంఘ కార్యదర్శిగారైన శ్రీ డా॥ చిలకూరి నారాయణరావుగారు ఈ మహోత్సవం హంపీనగరములో జరుగవలసి వుండి సేవామందిరమువారి కోరికపై ఇచట జరుగుచున్నదనియు, ఈ మహోత్సవ జయప్రద కార్యనిర్వహణకు తోడ్పడిన మహనీయులకును, ముఖ్యంగా సేవామందిరమువారికిని తాము ఎల్లపుడును కృతజ్ఞులుగా వుందుమనియు, ఈ మహోత్సవమును ప్రారంభించను కోరియుండిన శ్రీ ఆనెగొంది మహారాజ శ్రీ కృష్ణదేవరాయల వారు రానికారణాన శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారు మహోత్సవమును ప్రారంభించవలెననియు శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు అధ్యక్షత వహించవలెనని కోరుతున్నామని తెలిపిరి.

శ్రీ రాయలసీమ కళాపరిషత్తు అధ్యక్షులగు శ్రీ రావుసాహేబు రాజారావుగారు తమ పరిషత్తు తరపున విచ్చేసినవారలను ఆహ్వానిస్తూ శ్రీ విజయనగరరాజుల కళావైభవాన్ని, వారి సామ్రాజ్యపాలనను కొనియాడిరి.

అనంత కృష్ణశర్మగారి ప్రారంభోపన్యాసం

తరువాత శ్రీ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారు మహోత్సవమును ప్రారంభిస్తూ ఆంధ్రులలో ఇంకా కావ్యాభిమానం నశించి పోలేదనియు, ప్రాచీనమైన ఆంధ్రకావ్యాభిమానము ఇంకా అభివృద్ధిపొందు సూచనలు కానవస్తున్నవనియు తెలుపుతూ, కవిత్వమందు ఆంధ్రులకన్న ఇతరులకు అభిరుచి లేదనియు, అట్లనేక కళలలో సహా ఆంధ్రులుపేరు పొందినవారనియు, ప్రస్తుతం మనము సన్మానించుకవి శ్రీ శేషశాస్త్రిగారు ఈ కాలంలోగాక ఏ నాలుగు వేలఏండ్ల క్రిందటనో జన్మించి యుండవలసినవా డనియు, అయినా ఆతనికి ఈ కాలంలో తగినంత గౌరవము, మన్నన కలుగుచుండుటవల్ల ఆంధ్రులలో ఇంకను జీవత్వ మున్నదనవచ్చు ననియు, ఇక అధ్యక్షులు శ్రీ గాడిచెర్ల వారు ఆంధ్ర చారిత్రక పరిశోధకులలో ప్రథములనియు, అట్టివారు ఈ మహోత్సవమునకు అధ్యక్షత వహించుట ఒక గొప్ప విశేషమన్నారు.

అధ్యక్షోపన్యాసము

శ్రీ గాడిచెర్ల వారు ఈ విధంగా తమ అధ్యక్షోపన్యాసంలో చెప్పిరి: రాయలసీమలో శౌర్యం, ప్రతాపం, ఇంకా వుంది. ఇది యొక సముద్రం లాంటిది. ఇందులోనుండి ఎంతమందిని పైకి తీసినా ఇంకా వస్తూనే వుంటారు. రాయలసీమ వేరు, ఆంధ్రరాష్ట్రము వేరు అనే భావము మీ రందరు తొలగించుకొండి. ఎందుకంటే తెలుగు, కన్నడము, మహారాష్ట్రము భాష వేరైనప్పటికీ, జాతులు ఒకటేను. ఆంధ్రజాతి బౌద్ధమత ప్రారంభంలోనో లేక దాని సమకాలో చాలా అభివృద్ధి పొందినది. ఆర్యులే ఆంధ్రు లనవచ్చును. శ్రీశైలం నుండి ఈ ఆర్యులు అనేక భాగాలుగా విడిపోయారు. వీరే కన్నడులు మహారాష్ట్రులు ఆంధ్రులు.

పూర్వము విజయనగరరాజ్యంలో ఈ కన్నడులు ఆంధ్రులు మహారాష్ట్రులు కలసిమెలసి వుండేవారు. వీరందరి సభ్యత ఒక్కటిగానే వుండేది. ఈ అన్ని సభ్యతలకు చెందిన సభ్యులందరును. నేడిచట సమావేశమైనాము. శ్రీ కల్లూరి సుబ్బరావుగారు ఆంధ్రరాష్ట్రంలోని కన్నడులు. శ్రీ గోవిందరెడ్డిగారు కన్నడరాష్ట్రంలోని ఆంధ్రులు. ఇక నేను ఆంధ్ర-కర్ణాటకంగా మారిపోయిన మహారాష్ట్రీణ్ణి. దక్షిణ హిందూదేశంలో ఇతరదేశస్థుల దండయాత్రలను ఎదుర్కొనేందులకు బలమైన సామ్రాజ్యము విజయనగరసామ్రాజ్య మొక్కటే యని చెప్పవలసివస్తుంది. అప్పటికీ, ఇప్పటికీ చక్కనుపితాపుత్రులు "రాయలసీమ" కేమంచిపేరు గన్నది. ఇంతటిపెద్దసామ్రాజ్యాన్ని స్థాపించి, భారతీయ కళాసంస్కృతి, విజ్ఞానాన్ని పెంపొందిన ఆ శ్రీ కృష్ణదేవరాయలను మనము పేరు విధంగా కొనియాడాలి. శ్రీ కృష్ణదేవరాయలు అందరురాజులవంటివాడు కాడు.

లక్షద్ధ జర్మను అపజయం

రుమేనియాపైరష్యనుదండయాత్ర

మాస్కో, మే 29:

లానగరానికి వాయవ్యంగా నున్న రష్యను సైనిక స్థావరముల మీదకు జర్మనులు దండెత్తి పోయిరి. కాని, ఛాలా నష్టములు పొందైనకకు పారిపోవలసినవారైరి. స్టానిస్లావోవుకు ఆగ్నేయంగా జర్మనుసైనికులు 200 మంది హతులైరి.

మే 29 తేదీన రష్యాలో వివిధ ప్రాంతములందు 33 జర్మను విమానాలు పడగొట్టబడెను. రుమేనియాపైరష్యను విమానాలు దాడిపడినవి. రోమన్ అను పట్టణ సమీపంలోను హుషీ అను పట్టణ సమీపంలోను గల విమానాశ్రయముల మీద బాంబులు వేసెను. 36 శత్రువిమానాలు ఇచట జరిగిన విమాన పోరాటంలో నాశనం చేయబడెను.

అరేబియా సముద్రాన చైనా నావ నష్టం

శత్రువులు టార్పెడో ప్రయోగించారు

వాషింగటను, మే 29:

చుంగ్ చెంగ్ అను చైనా నావ (అమెరికాలో నిర్మింపబడిన లిబర్టీ నావ) యొక్క దానిని గత ఫిబ్రవరి మాసారంభంలో అరేబియా సముద్రంలో శత్రు జలాంతర్గాములు టార్పెడోను ప్రయోగించి మంచివేసెనని అమెరికను నౌకాశాఖాధికారులు నేడు ప్రకటించుచున్నారు.

డీవెలరాపట్టు నెగ్గెనా?

ఐర్లండులో ఎన్నికల ఫలితం

డబ్లిను, మే 31:

ఈమన్ డీవెలరా ఎన్నికల ప్రచారం రాత్రి ముగిసింది. ఆయన పంట సంచారం చేసిన జర్నలిస్టులు ఆయన నెగ్గాడని అంటున్నారు. డీవెలరాపార్టీకి వ్యతిరేకమైన మెజారిటీ వస్తుందని వారంటున్నారు పోలింగ్ రేపు.

ఫిలడెల్ఫియా కార్మిక సమావేశ నివేదిక

రూజ్‌వెల్టు కాంగ్రెసుకు అందజేశాడు

వాషింగ్టన్, మే 29:

ఇటీవల ఫిలడెల్ఫియాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశ నిర్ణయాలను, సిఫారసులకు సంబంధించిన నివేదికను ప్రెసిడెంట్ రూజ్‌వెల్టు అమెరికన్ శాసనసభకు (కాంగ్రెస్) అందజేశాడు. "ఈ కాగితాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి కాంగ్రెస్ సభ్యులు తెలుసుకోడానికి పంపుతున్నాను", అని రూజ్‌వెల్టు తెలియజేశాడు.

డెన్మార్కు తీరమున జర్మను సన్నాహాలు

స్టాకుహోం, మే 29:

సేనలను రవాణాచేసే చిన్నచిన్న నావలను అనేకము డెన్మార్కులోని కోపెన్‌హాగెన్ రేవులోను డెన్మార్కుతీర సమీపమందున్న బోర్న్‌హోం దీవి వద్దను జర్మనులు విపరీతంగా చేర్చుచున్నారు- అని డెన్మార్కు ప్రాంతంనుండి స్వీడెనుపచ్చిన ప్రయాణీకులు కొందరు చెప్పుచున్నారు. ఈ వార్తలు స్వీడెనులో కొంత ఆందోళన కలుగజేయుచున్నవి.

ద్వితీయరంగ సేనల పరిశీలన

లండను, మే 29:

ద్వితీయరంగం ఆరంభించుటకు ఆయిరోపాఖండంమీదకు దండెత్తు నిమిత్తమై సిద్ధపరచబడిన పరదేశసేనల సన్నాహాలను, యుద్ధయాత్రాసర్వసేనాని యగు యీసెనహావరుగారు సందర్శించి పరిశీలించివచ్చిరి. సేనలన్నియు సమర్థంగా ఉన్నవన్నారు

ఆయన సాహిత్యంలోను, సమరాంగణంలోను ఆరితేరినవాడు. ఆయన చెద్దనచేత "గండపెండేరము" తొడిగించుకొనవలసినవాడు కాని, తాను తొడిగవలసినవాడుకాదని సేనవాళ్లకు చెప్పుచున్నాను. ప్రస్తుతం ఇరువు సమాలోచనలు జరుగుచున్నకవి శ్రీ శేషశాస్త్రిగారు శ్రీ కృష్ణదేవరాయల గండపెండేరమునకన్న ఉత్కృష్టమైనదని భావించాలని కోరుతున్నాము"

స్థానిక వార్తలు

చెన్నపురి ఆంధ్ర మహాసభ

మదరాసు, మే 30:

శ్రీ పింగళి లక్ష్మీకాంత కవిగారు 31 వ తేదీ సాయంత్రం 6 గం॥ లకు పైసభలో 'తంజావూరు తెలుగు'ను గూర్చి ఉపన్యసిస్తారు.

యం. యు. సి. హాకీ

పైపందెములలో నిన్న సాయంత్రం యం. సి. టి. ముత్తయ్యశెట్టి పాఠశాల జట్టు మదరాసు యునైటెడు క్లబ్బు జట్టును 1-0 గోలుతో మొదటి రౌండులోనే ఓడించెను.

పత్రికా శాసనక్రింద కేసు

గత 16-2-44 తేదీని ఆరువందల ప్రముల విద్యార్థుల ఫెడరేషను కరపత్రాలను ప్రభుత్వం అనుమతి లేకుండా ప్రచురించారను నేరమునకై శ్రీ పి. రామమూర్తి, శ్రీ ఎస్. రామకృష్ణన్ అనువారిపై అయిదవ రాజధాని మేజస్ట్రేటు శ్రీ కుమరయ్యగారు, పత్రికా శాసనం సెక్షను 18 (1) క్రింద యీ వాళ్ళ ఛార్జి మోపారు. కేసు విచారణ జూను 12 వ తేదీకి వాయిదా వేయబడెను.

మదరాసు బట్టల వర్తకుల గుమాస్తాల సంఘం

పై సంఘంవారి బహిరంగసభ 27 తేదీన శ్రీ కృష్ణదాస్ లూమాల్కెటులో శ్రీ శెల్వపతి శెట్టిగారి అధ్యక్షతను జరిగెను. మదరాసు బట్టలవర్తకుల గుమాస్తాలు తమ అభ్యుదయముకొరకై జాతి మత భేదాలు పాటింపక ఐక్యతతో మెలగుట అవసరమని అధ్యక్షులు యితర ఉపన్యాసకులు చెప్పిరి.

తుపాకిదెబ్బతో జనరలుఆసుపత్రిలో చేరెను

నిన్నసాయంత్రం మాధవరంలో ఒక లెంకాయతోటయందు తుపాకిగుండు దెబ్బతగిలిన పుణ్యాకోటి గ్రామణి (30) అను కల్లుగీసేవాడు నిన్నరాత్రి మదరాసు జనరలు ఆసుపత్రిలో చికిత్సకుగాను చేర్పబడెను. అతడు అపాయస్థితిలో నున్నాడు.

దత్తమండలములలో ముంగారి పత్తిపంటపై నిషేధం

దత్తమండలములందు ఆహారధాన్యముల పంటలు అభివృద్ధిచేసే ఉద్దేశ్యంతో, ఆ జిల్లాలలో విశేషభాగమున సాగుచేయబడు ముంగారి పత్తిపంటను మదరాసు ప్రభుత్వంవారు కొంతవరకు నిషేధించగ సంవత్సరం జూను 15 వ తేదీ ఉత్తరువు జారీచేసియుండిరి.

ఏస్థలములో నైనాగాని పూర్తిగా ముంగారి పత్తినే పండించరాదనిన్నీ, యితర ధాన్యములపంటల మధ్య సాగుపెట్టితే యీ పత్తి ఒకవరుసయుంటె ఆహారపుపంట రెండువరుసలకు తగ్గరాదని నిషేధింపబడియుండెను. పై నిషేధమును యీవత్సరం కూడా అనగా 1944 మే 23 వ తేదీనుండి అమలుపరుచుటకు ప్రభుత్వం నిశ్చయించియున్నది.

రోజుకు 20 గంటల మౌనం

బొంబాయి, మే 29:

మహాత్మాగాంధి జూహులో మరొక పక్షం రోజులు వుంటారని తెలుస్తున్నది. ఇకమీద దినానికి 20 గంటలు గాంధిజీ మౌనం వహిస్తారు. సాయంకాలము 4 మొదలు 8 గంటలవరకు మాత్రమే మాటలాడుతారు. డా॥ గిల్డర్, సుశీలనాయర్ గారలు గాంధిజీ ఆరోగ్యం విషయమై ఈ విధంగా ప్రకటించారు: "ఈ వేళ మధ్యాహ్నం 3 గంటలకు మహాత్మాజీ మౌనవ్రతం చాలించారు. ఇంకా నీరసంగా, బలహీనంగా వున్నప్పటికీ ఉత్సాహంగానే వున్నారు. రక్తపు పోటులో వివిధసమయములలో అమితంగా హెచ్చుతగ్గులు కనపిస్తూ వుండినవి. గాంధిజీ ఆరోగ్యంలో అభివృద్ధి చాల నిదానంగా వుంటున్నది. కనక, యింకొంతకాలంవరకు ఆయన నిత్యం చాలా సేపు మౌనం వహిస్తూ వుండే బాగుంటుంది. మహాత్ముని దర్శనార్థమై వచ్చేవారి విషయంలో గల నిబంధనలు అమలులోనే వుంటవి.

మన శాంతి లేదు

1వ పేజీ తరువాయి

వల్లభాయిపటేల్, అబుల్ కలాం ఆజాద్, రాజేంద్రబాబు, జవహర్‌లాల్ నెహ్రూలాగార్లకంటే మిత్రులు వెంటలేరు. సముద్రతీరపు ఒడ్డులో మౌనవ్రతం పాటిస్తూ వున్నప్పటికీ, మనశ్శాంతి లేకపోవడంచేత, గాంధిజీ ఆరోగ్యాన్ని పూర్తిగా కోలుకోడానికి తగిన వాతావరణం లేదు. తాను వెలుపల స్వేచ్ఛను అనుభవిస్తూవుంటూ, తమ సహచరులు, వేలకొలది అనుచరులు జైళ్లలో చిత్రహింసకు బాధపడివుండడం మహాత్ముని కి చాలా కష్టంగా వున్నదని గాంధిగ్రామాలలో సన్నిహితంగా ఆయనను పరిశీలించిన మిత్రులు అనుకుంటున్నారు. దేశపరిస్థితి ఇంత నిరాశాజనకంగా వుంటుందని ఎన్నడూ ఆయన అనుకోలేదట కూడాను.

కళాక్షేత్ర
(శ్రీమతి రుక్మిణీదేవి
నిర్వహణము క్రింద)
సంగీత నిరోమణికోర్సు
(మద్రాసు యూనివర్సిటీ)
జటపుటలు అత్రాపురాజదిన మొదటి సంస్థ.
ప్రిన్సిపాల్: సంగీత కళానిధి
టైగర్ కే. వరదాచారియర్
ఎయిడ్ టీచర్స్: మాత్రాలు అండ్ ప్రిడీలు.
మొదటిదేరం ప్రారంభము 1944 జూన్ 3
[illegible]
మద్రాసు యూనివర్సిటీ మ్యూజిక్ డిప్లమా పరీక్షలలో మాదాలు రోజులు.
అడ్మిషన్లు మరియు వివరములకు:—
కళాక్షేత్ర, కళాక్షేత్ర,
అడయార్, మద్రాసు.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు1/12/- సం॥ర ఫలితం నెలవారీ రు 2.
పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

చెడ్డసిరాలవలని బాధ యపరిమితము

రేడియో సిరాలను
అనేకులు వాడి సుఖము ననుభవించుచున్నారు.
మీరును వాడుడు.
స్టేషనరీ వర్తకులందరివద్దను దొరుకును.
Apply:—RADIO INKS
DISTRIBUTING CO.,
MADRAS.
Now at TIRUPATI

Use DENTOXYL Tooth Paste. It whitens the teeth, strengthens the gums, refreshes the mouth and sweetens the breath.

DENTOXYL TOOTH PASTE
SOLD AT ALL CHEMISTS
THE DENTOXYL CO., Sadar, KARACHI.

పో. బా. 3116 బొంబాయి. పో. బా. 1212 మద్రాసు.
ట్యూబు 1-కి రు 1/-వంతున అన్నిస్టోర్లలో దొరకును.

కాంతరిడైన్
తలనూనె
శ్రేష్ఠమయిన తలనూనె

చుండ్రు, వెంట్రుకలు సన్నబడుట, అకాలములో నెరయుట మొదలగు వెంట్రుకల యొక్కయు తలచర్మముయొక్కయు వ్యాధులను పోగొట్టుటలో అమోఘమైనది.
BENGAL CHEMICAL
CALCUTTA :: BOMBAY
మద్రాసు యేజంట్లు:
ఎన్. దేశాయ్ గౌండర్ & కో,
41, బందరు వీధి.

నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ

భువనగిరిలో 11 వ సమావేశం

భువనగిరి, మే 27:— నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభయొక్క పదునొకండవ సమావేశము శ్రీ రావి నారాయణరెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశమైనది. సమావేశమునకు పూర్వము అధ్యక్షుడు పదునొకండు జతల ఎడ్లబండ్లట్టిన బండిపై ఊరేగింపబడెను. దాదాపు 5 వేలమంది పాల్గొనిరి. స్త్రీ పురుష బాలురు దేశములు పాల్గొనినవి. ఊరేగింపు తెలంగాణ పతాకతో జరిగిన కిసాన్ మహాసభకు కష్టలేని ఆవరణలో జరిగినది. రైతులకు సంబంధించినట్టి తెలంగాణ కరువునకు సంబంధించినట్టి ఫాసిస్టు నాజీరాక్రమణకు సంబంధించినట్టి పాటలు పాడెను.

సాయంత్రము 4 గంటలకు పీరేశలింగం వర్ధంతి జరిగినది. పీరేశలింగముగారిని గురించిన బుర్రకథ చెప్పబడినది

ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసం

ప్రస్తుత దేశపరిస్థితులనుగురించిన్నీ, నల్లగొండ జిల్లా ప్రాముఖ్యాన్ని గురించిన్నీ ప్రసంగించిన మీదట ప్రజల సమస్యల గూర్చి ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీలక్ష్మీ నరసింహారెడ్డిగారి రిట్లు చెప్పినారు

ఇపుడు మనల నెదుర్కొనుచున్న సమస్యలన్నీ గలవు. నల్లగొండ జిల్లాలోని పరిస్థితులను గూర్చి ప్రత్యేకంగా చెప్పుచుల నాధర్మమని తలుస్తున్నాను. ఈ జిల్లాలో ఈ సంవత్సరము ఆహారపరిస్థితి తీవ్రంగా ఉన్నది కొన్ని ప్రాంతాలలో పంటలు నష్టమైనవి. భువనగిరి, జనగామ తాలూకాలు తప్ప తక్కిన తాలూకాలలో ఆహారధాన్యాలు కొరతగానున్నవి. ముందు ఈ కొంత తీవ్రరూపం దాల్చి ప్రజలకు బాధాకరంగా పరిణమించవచ్చును. దేవరకొండ తాలూకాలో ఎప్పుడును కరువు తాండవమాడుతూ వుంటుంది ఎప్పుడూ అక్కడ ధాన్యం కొరతగానే ఉంటుంది. ఈ విషయం ప్రభుత్వమే ఒప్పుకున్నది. దేవరకొండ తాలూకాలో ఈ సంవత్సరము తక్కిన తాలూకాలలో కంటే పంటలు చాలా దెబ్బతినినవి. రైతులకు తీరనిదెబ్బ తగులుటచేగాక ఆ తాలూకాలో ఆహారపదార్థముల కొంత చాలా తీవ్రముగానున్నది. పునాసలో లేవీ ధాన్యం రైతులు ఆ తాలూకాలో చాలా వరకు ఇతర తాలూకాలనుండి కొనితెచ్చి వెల్లించినారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే హైద్రాబాదు కార్పొరేషనువారు ఆ తాలూకాలో ధాన్యం కొంటున్నారనియు ఆ తాలూకాలనుండి తీసుకపోతున్నారనియు తెలుస్తున్నది. ఇతర తాలూకాలనుండి ఆ తాలూకాకు సహాయము పంపవలసియుండగా ఆ తాలూకానుండియే ధాన్యం తీసుకపోయి అక్కడి పరిస్థితులు దారుణరూపం దాల్చునట్లు చేయడం వివిధ కారకము. యధార్థపరిస్థితులను గుర్తించకపోవడం అక్కడి ప్రజలకు కరువు దెచ్చిపెట్టడం అవుతుంది కనుక వెంటనే ఆ తాలూకానుండి ధాన్యం బయటికి తీసుకపోకుండా మానివేయాలి ఇతర మిగులు తాలూకాలనుండి ఆ తాలూకాకు ధాన్యం ఎగుమతి అయ్యే ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలి. ఇతరతగును తాలూకాలనుండిగూడ ధాన్యం ఎగుమతి ఆపివేసి మిగులు తాలూకానుండి ధాన్యం రప్పించి అవసరమైనట్లు చూడవలయు యిదే అవసరం.

జాగీరు ప్రజలు

మహాసభ జాగీరు ప్రజల సమస్యను గూర్చియు కౌలుదారు హక్కులను గూర్చియు తగిన శ్రద్ధ తీసుకుంటూనే ఉన్నది ఈ జిల్లాలో ఈ రెండు సమస్యలకు ప్రత్యేకతగలదు. ఈజిల్లాలో ఎన్నియో జాగీరు లుండి వేరు వేరు జాగీరులలో వేరువేరు సమస్యలుద్భవించుటవలన ఈ సమస్య మరింత జటిలమైపోయినది. ప్రజల కష్టాలు తీర్గడంలేదు. ఈ విషయంలో బాగా చర్చించి మహాసభ తీసిన నిర్ణయాలు చదివి జాగీరు ప్రజలకు మార్గము చూపించాలి.

ఆహార పరిస్థితి

రాష్ట్రమంతటను ఆహారపరిస్థితి చాలా కష్టముగా ఉన్నది. కొన్ని జిల్లాలలో ధాన్యం కొరతగా నున్నది. మూరుకరువు పరిస్థితి తీర్పడనో యేమోనని భయంగా నున్నది. బీదజనులస్థితి ముందు చాలా భయావహంగా ఉండగలదు కరువు కాటకాలు రాకుండా అపడానికని ఉద్దేశింపబడిన ధాన్యపువర్తకుల స్కీము పరిగా రైతులకు కష్టంకాని విధంగా అమలు జరుగుటలేదు. ఉద్యోగులు నిరంకుశంగా ప్రవర్తిస్తున్నారు. ధాన్యపువర్తకుల స్కీము కూడా ఎన్నో లోపాలున్నవి రైతులకు అనుకూలంగాను స్కీము జయప్రదంగా జరుగునట్లును లోపాలు సవరింపబడుటకు తగిన సూచనలు మహాసభ యిస్తుందని ఆశిస్తున్నాను. ఇంకా రాష్ట్రంలో దేశీయుల నెదుర్కొంటున్న సమస్యలన్నటిని సమగ్రంగా చర్చించి తగిన నిర్ణయాలు మహాసభ చేస్తుందని ఆశిస్తున్నాను.

అధ్యక్షోపన్యాసం

శ్రీ రావి నారాయణరెడ్డిగారు తమ అధ్యక్షప్రసంగమునం చనేక విషయముల నిచ్చించిరి. ప్రధానభాగములనిచట పొందుపరుపబడినవి.

ఈనాడు భారతదేశమును, దానితోబాటు మనరాష్ట్రమును నెదిరించుచున్న సమస్యలలో అత్యంత ముఖ్యమైనది ఆహార సమస్య. ఈ సమస్యను మనము పరిష్కరించక పోయినచో గతించిన ప్రమాదకరమైన పరిస్థితులు ఉద్భవించుట కవకాశమున్నదనో బెంగాలు రాష్ట్రమందలి కరువు కాటకాలే వేనోళ్ల చాటుచున్నవి. ఆహార పదార్థముల ధరలు విపరీతముగా పెరిగి ప్రజలందు బాధలతో లేకపోవుటచే బెంగాలునందు యిట్టి భయంకర పరిస్థితులు ఉద్భవించినవి.

ధరల కంట్రోలు

ప్రభుత్వము గరిష్ఠంపత్రము ధరల కంట్రోలు ప్రకటించినదని కంట్రోలు ప్రకటింపబడినగానె బజారునందుండు ధాన్యము మాయమైనది. కంట్రోలుపద్ధతిని నిల్వ వ్యాపారస్థులు అయిజరుగకుండా నిరోధించినారు. ప్రభుత్వ అధీనములందు స్టాకులు లేకపోవుటచేతను, నిలువ వర్తకులవద్దనుండి ధాన్యము మార్కెట్టులోనికి దెప్పించజాలని ప్రభుత్వ అసమర్థతచేతను ధరల కంట్రోలు నామమాత్రశిష్టమై పోయినది. అందుచేతనే గత సంవత్సరము దశమాంధ్రమహాసభ ప్రభుత్వముద్దు స్టాకులుండు అవసరమును గుర్తించి "ప్రభుత్వము పరభరాలను కంట్రోలుచేయకయే ధరలను నిర్ణయించుటవల్ల మార్కెటునుండి ఆహార పదార్థములు మాయమైనవి" అని అభిప్రాయపడినది ప్రభుత్వ ధరలకంట్రోలు అపజయఫలితంగా ఆహారపదార్థముల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి.

రైతులపై పన్నుభారము

మనరాష్ట్రమునందు, ముఖ్యముగా తెలంగాణారైతు పన్నుభారముచే కృంగి కృశించి పోవుచున్నాడు. ఆంధ్రమహాసభ వేదికనుండి రైతులపైగల పన్నుభారము తగ్గించుటకై ఆందోళన చేయబడుచునే యున్నది. కాని కరువు కాటకాలు ప్రబలుచున్న ఈ రోజులలో, ఈ కోర్కెలకు అత్యంత ప్రాముఖ్యత లభించినది. రైతు పన్నుభారముచే నిర్వాహకులారితము జీవితమును గడుపుచున్నాడు. పన్నుభారము తగ్గించి అధికాహారోత్పత్తికై ఆతనియందు ఉత్సాహము కల్పించవలసిన అవసరమెంతేని కలదు. రైతుకు పన్నుభారము తగ్గించువిషయములో ఇదివరకు ఆంధ్రమహాసభ వేదికనుండి కోరబడిన కోర్కెలనే నేను బలపరుస్తున్నాను.

పాలేరుప్రాజెక్టు సుమారు 25 లక్షల వ్యయముతో నిర్మింపబడినది. దీనిక్రింద 20 వేల యకరాల తీరిధూమి నిర్ణయించబడినది. కాని పగటున ఎనిమిదివేలు మాత్రమే సాగుచేయబడుచున్నది. కొన్ని సంవత్సరములు మాత్రము 12 వేల యకరాలు సాగైంది. ఎక్కువ సాగుచేయించవలయునని అధికారుల పట్టుదల. ప్రాజెక్టు క్రిందిరైతులకు కష్టపరంపరల చేకూర్చినది విచారరేఖ పడవాలు, తలపురూల్లు ఈ ప్రాజెక్టుక్రింద ప్రతిసంవత్సరము జరిగే సామాన్యవిషయమైపోయింది. అధికారుల యీ నిరంకుశ విధానాన్ని అడ్డుకోలేక కొందరు రైతులు నేద్యము జేయకయే కొన్నిభూములకు సాలీనారకము చెల్లించుచున్నారు. ప్రాజెక్టుకు పైభాగమున ప్రవహించు ఆలేరునుండి కాలువతీసినచో 20 వేల యకరములు సాగగుటకు అవకాశమున్నది. స్థానిక ఆంధ్రమహాసభ తరపున ఆందోళన జరుపబడినది. మొన్న మొన్ననే ప్రభుత్వమువారు ఈ స్కీమును అంగీకరించినట్లు తెలియుచున్నది. ఈ స్కీము అమలుపరుచుటకు ఎంతకాలము పట్టునో ఎవరునూ చెప్పజాలరు. ప్రభుత్వము రాష్ట్రమునందలి అన్నిప్రాజెక్టులనుగురించి తక్షణమే శ్రద్ధ వహించవలయును.

విద్యాసమస్యలు

ప్రభుత్వము సంవత్సరమున కించుమించుగా వేక కోటిరూపాయలు విద్యాశాఖపై ఖర్చుచేయుచున్నప్పటికి, రాష్ట్రమందలి అక్షరాస్యులసంఖ్య పెరుగుటలేదు తెలంగాణాలో యితరప్రాంతములకంటే అక్షరాస్యుల సంఖ్య తక్కువగానున్నది. ప్రభుత్వము జనసామాన్య విద్యాభివృద్ధికై తగు ప్రయత్నము జేయుటలేదు.

ఉస్మానియా యూనివర్సిటీ ఉద్దేశము ప్రజల వారిమాతృభాషయందు విద్యగర పుటలేదు యని ప్రభుత్వము ప్రకటించినది. తమ విద్యావిధానానికి ఇట్టి పవిత్రమైన ఉద్దేశమును ప్రకటించుము, తెలుగుప్రజు ప్రజలపు మాతృభాషలను తెలుగు, మహారాష్ట్ర, కర్ణాటకభాషల యందు ప్రోత్సాహ మొసగుటలేదు. పై పరస్పర విరుద్ధమగు ఆచరణలో పెట్టు గౌరవము ఉర్దూభాషకుమాత్రమే యొసగుట పక్షపాతమని జెప్పసాహసించుచున్నాను. కాతేని విశ్వప్రజల మాతృభాషలయందొసగుట ఆచరణయోగ్యము కాదని భావించిన బ్రిటిషు రాష్ట్రములవలె కాలేజి కిండితరగతులన్నిటియందును ప్రజల మాతృభాషద్వారానే విద్యగరుపు ఏర్పాటు జేయవలసియుండెను. ఇది చాలా న్యాయమైన కోర్కె కాని అట్లుజేయక వారు ప్రకటించిన సిద్ధాంతములనే భంగపరుచుకొనుచున్నారు.

పౌరసత్వములు

పౌరసత్వములు ప్రజల ప్రజాస్వామిక హక్కు పీటి నిమిషరాష్ట్రమునందింకను మనము పొందజాలకపోవుట విచారింపవలసిన విషయము. ఇప్పటికి మనము దరఖాస్తులు పంపనిది సభలు లేకపోలేదు. సభల కనుమతి సంపాదించుటలో ప్రజాసేవకు లనుభవించుచున్న చిక్కులు, నిర్బంధములు విపరీతముగా నున్నవి. సకాలమున దరఖాస్తులుపంపినా గడువులోపల అనుమతి రాకపోవడము, సభలు ఆపివేసి ప్రజలకు అసంతృప్తి, నిరాశ కలుగజేయడము సర్వసాధారణమైపోయినది. ఈ నిషేధములనాకుతో స్థానికాధికారులు విపరీతచర్యలకు పూనుకొంటున్నారు. బజారులోనిచ్చి పదిమందితోటి రాజకీయవిషయము, అభివృద్ధి విషయము, జపాన్ వ్యతిరేకప్రచారముగాని చెప్పినా కేసులు పెట్టుచున్నారు. ఇందులకు సూర్యాపేట కార్యకర్తలు బి. సుబ్బారావు, తిరుమల రావుగార్లపై నడుస్తున్న కేసులే ఉదాహరణము. కనుక ప్రభుత్వము ఈ నిషేధాన్ని వెంటనే తొలగించవలయును. అట్లు తొలగించేవాక రాజకీయ సభలకు ఏడుదినములకుముందు దరఖాస్తు పంపినచో సభకై ప్రత్యేక అనుమతి లేకుండా జరుపుట కవకాశ మీయవలయును.

1938 వ సంవత్సరమున గానింపబడిన స్టేటుకాంగ్రెసుపై నిషేధము ఇంకా తొలగింపబడలేదు. మహారాష్ట్ర పరిషత్తుకు ఎన్నుకోబడిన అధ్యక్షునిపైనను, ప్రధాన కార్యదర్శి మరియు ఇతర ముఖ్యమైన కార్యకర్తలపైనను ప్రభుత్వము పెట్టిన ఆంక్ష గర్హింపదగినది.

ఆంధ్రోద్యమమును స్థాపించి దానిని ఎన్నియో ఆటంకములు వచ్చినను అత్యంత ఓపికతోను, జాగరూకతతోను నడిపిన శ్రీమాడపాటి హనుమంతరావు పంతులుగారు మనకందరికిని పూజనీయులు. వారు నిజాంరాష్ట్ర ఆంధ్రులకు జేసిన సేవ అపారమైనది. ఈ సందర్భమున శ్రీ పంతులుగారు చేసిన ప్రజాసేవను స్మరింపకపోయినచో మనకర్తవ్యమును మరచినవారమగుదుము.

నిర్మాణ సమస్యలు

ఆంధ్రమహాసభ దినదినాభివృద్ధి జెందుటగాంచి మనమందరము సంతసింపవలసియున్నది ప్రజాకంగల దైనందిన సమస్యలపై కార్యకర్తల నిరంతర కృషిద్వారానే ఈఅభివృద్ధిని సాధించజాలుచున్నాము. నిర్మాణపరిత్యాగూడా అభివృద్ధి జెందినాము ఆంధ్రమహాసభ నిజాంరాష్ట్రములోని ముఖ్యమైన ప్రజాసంస్థగా అభివృద్ధి జెందినది. ఇది చాలదు. మన మహాసభ తెలంగాణాయందలి అందరికి ప్రాతినిధ్యం వహించి, మనసమస్యలన్నిటిని పరిష్కరించేసంస్థగా అభివృద్ధి చేయవలసియున్నది.

(స్వకీయవిలేఖరి)

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

బాపట్ల:— నూతలపాడు గ్రామంలో మంజర్ల సీతారామయ్య సంఘముగారి అధ్యక్షతను ఘనస్వాతంత్ర్యవాదుల జయప్రదముగా జరుపబడెను. స్వాతంత్ర్య ఆయుర్వేద వైద్యసంఘం ఏర్పాటు చేయబడెను.

చీరాల:— ఈ పురి కొట్ల సమాజాల పక్క శిథిలాలల్లి వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను జరిగింది కేంద్ర ప్రభుత్వంవారు పాపు అసిస్టెంట్స్ ఆక్టు, వారపు సెలవు చట్టాను మద్రాసు రాజధానిలో కూడా అమలు చేయవలసిందని మద్రాసు ప్రభుత్వమును కోరుతూ తీర్మానించిరి. ఆహార పదార్థములధర పెరిగిపోతూ వున్నందున యుద్ధ భీతియుల నిస్పించవలసిందని కొట్ల యజమానులను కోరిరి.

రేపల్లె:— ఈ తాలూకా చేనేత పారిశ్రామిక సంఘం కార్యకర్త సమావేశం భట్టిప్రోలులో ఆకురాతి లక్ష్మయ్యగారి అధ్యక్షతను జరిగింది. భట్టిప్రోలు, రేపల్లె, కనగాల, పెలవరం గ్రామాలలో ప్రబలిన నూలుబట్టకు మార్కెటును అరికట్టుటకు ఒకఉపసంఘం ఏర్పాటు చేయబడెను. జూన్ నుండి వారంలో జరుగనున్న తాలూకా చేనేత పారిశ్రామిక సభకు ఆకురాతి లక్ష్మయ్యగారిని అధ్యక్షులుగానూ, గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారుగారిని సభా ప్రారంభకులుగాను ఎన్నుకొనిరి.

ఆలపాడు:-తిన్నీరు గోపాలకృష్ణయ్య, సూర్యనారాయణగార్లచే నిర్మింపబడిన విద్యానాశ్రమ ప్రారంభోత్సవము మదనమోహన విద్యాసాగర్, పట్లమూడి వెంకటరత్నం, కొడాలి లక్ష్మీనారాయణ, బ్రహ్మానందరావు స్వామిగార్ల సమక్షమున జరుపబడెను. ఆశ్రమం శ్రీ స్వామివారికి అర్పింపబడెను.

మీ కుమారుడు.....

భారత వైమానిక దళంలో ఒక పైలటుగా వుండగలడు.

అతడు తన యూనిఫారం మీద ఐ. ఎ. ఎఫ్. యొక్క "వింగ్సు" బిళ్లను ధరించి, మీ కుటుంబానికి యెంత గౌరవం తెస్తాడో ఆలోచించండి. వందలకొలది భారత యువకులు యిదివరకే ఐ. ఎ. ఎఫ్. లో చేరి పనిచేస్తూ గౌరవనీయంగా, చాల ధనము సంపాదిస్తున్నారు. వీరు యిపుడు హిందూదేశాన్ని రక్షించటానికి తోడ్పడటమే కాకుండ, యుద్ధానంతరము పౌరసంబంధమైన విమానయానంలో లాభదాయకమగు జీవితానికి మంచి పునాది వేసుకుంటున్నారు. మీ కుమారుడు గూడ ఒక పౌరుషమైన ఉద్యోగము చేయనిండు. అతడు ఐ. ఎ. ఎఫ్. లో విమానమునందు పనిచేయుటకు అతన్ని దీవించి, ప్రోత్సహించి పంపండి.

అర్హతలు:-సాధారణముగా హెచ్చు ప్రమాణముగల విద్యనేర్చి యుండవలెను. గ్రంథస్థమైన యింగ్లీషు, సాధారణంగా మాట్లాడుకొనే యింగ్లీషు యొక్క భాషాజ్ఞానము బాగుగా తెలిసి యుండుట ముఖ్యావసరమై యున్నది. వయస్సు 17½ మొదలు 28 సం॥ల లోపు. యుద్ధసమయమున విమానములో పనిచేయునప్పుడు శ్రమకోర్చి వుండవలెను కావున అభ్యర్థులు మంచి శరీర దార్ఢ్యత కలిగియుండవలెను. దృష్టి వర్ణదృష్టి ప్రమాణముగా వుండవలెను. సులోచనములు పెట్టుకొనగూడదు. గుండె, ఊపిరితిత్తులు, మామూలు దేహారోగ్యము, బాగా వుండవలెను కనీసము ఎత్తు 63 అంగుళములు.

జీతము:-సెలెక్టుచేసికొనబడిన అభ్యర్థులు ఆఫీసరు కాడెట్సుగా తీసికొనబడుదురు. రోజుకు రు. 5-4 లున్నూ వివాహితులైనచో నెలకు రు 55/-లున్నూ యివ్వబడును. విమానమును నడపుటలో మెలిమెంటరీ ట్రెయినింగు జయప్రదముగా పూర్తిచేసినవారు నెలకు రు 405/-ల జీతము మీద కమీషన్డు అట్టింగు పైలట్ ఆఫీసరుగా నియమింపబడుదురు. ఈ హోదాలో వారు ఆరు నెలలు ప్రొబేషనరీగా వుండి నెలకు రు 490/-ల జీతము మీద పైలట్ ఆఫీసరుగా నియమింపబడెదరు. ఆరునెలలు తృప్తికరముగా పైలట్ ఆఫీసరు హోదాలో పనిచేసినతరువాత, నెలకు రు 530/-ల జీతముమీద ఫ్లయింగ్ ఆఫీసరుగా నియమింపబడుదురు. వివాహితులకు హెచ్చు జీతము యివ్వబడును.

ఐ. ఎ. ఎఫ్. లో చేరి విమానమునందు పనిచేయుడు

Fly with the I.A.F

మీచోటగల డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు, పోలీసు కమీషనరు, రిక్రూటింగు ఆఫీసరు లేక జనరల్ పోస్టాఫీసు నుండి దరఖాస్తుఫారము (I.A.F.Z. 2290) తెచ్చుకొని మీ సమీపమున గల ప్రావిన్షియల్ సెల్షన్‌బోర్డు సెక్రటరీగారికి పంపుడు.

మద్రాసు: కోటకి, ప్రావిన్షియల్ బోర్డు, సెనేట్‌హౌస్, చేపాక్, ట్రిప్లికేన్, మద్రాసు.

AAA 764

ఇండియన్ బ్యాంక్,
లిమిటెడ్.
సీజన్ డిపాజిట్లు
రు. 10,000 అంతకు పైబడిన
మొత్తములు యిప్పుడు దినువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.
3 నెలలకు సం॥ నకు 2%
4 " " 2¼%
అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 30-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.
ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

కుప్పు
బొల్లి, సుఖవ్యాధులకు
రెడ్డి & కో.,
గోపాలపురం.
తా॥ గోదావరి.

10-వ నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్,
రాజమండ్రి.
పిఠాపురం యువరాజావారి బంగాళాకు ఆనుకొనియున్న ట్రంకురోడుమీద 1944 జూన్ 9 మొదలు అఖండగోదావరి పుష్కరములలో పైన తెలిపిన ప్రదర్శనము జరుగును. వారివారి వస్తువులు ప్రదర్శించుటకు పారిశ్రామికులకు, శిల్పులకు దివ్యమైన తరుణము. స్టాల్సుకు వెంటనే బుకింగు చేసికొనుడు. వివరములకు:—
ఎన్. నూరుద్దీన్,
మేనేజింగ్ ప్రొప్రయిటరు,
నేషనల్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్, రాజమండ్రి.

శాస్త్రీయమైన ఔషధములు.
శాస్త్రీయముగ తయారుకావబడిన ఔషధములు ఎట్టివ్యాధినైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మిగుల శ్రద్ధతో తయారుచేయుచు ఆంధ్రుల ఆదరాభిమానముల బడయుచున్న సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,
చింతలూరు.
ఆలమూరుపోస్టు, తూర్పు గోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 80 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము.

పశ్చిమగోదావరిజిల్లా డెల్టా రైతుమహాసభ

ది 3-6-1944

రైతు మహాశయులారా!

పశ్చిమగోదావరిజిల్లా డెల్టా రైతుమహాసభ ది 3-6-44 సంవత్సరం తేదీని మదరాసు ప్రావిన్షియల్ రైతు అసోషియేషన్ అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి సి. ఎ. ఇ. గారి అధ్యక్షతను యేలూరు తాలూకా పోతునూరు గ్రామములో మధ్యాహ్నం 3 గంటలు లగాయితు జరిగింపబడును.

రావుబహదూరు కిల్లిచిట్టి అబ్బాయినాయుడుగారు

— సభా ప్రారంభమును గావింతురు —

యీ సభలో రైతులకు గల పెక్కు ఇబ్బందులను గురించి అందు ముఖ్యముగా నీటి పంచకమువల్ల రైతులు పడుచున్న బాధలను గురించి చర్చించిన మీదట ప్రభుత్వము వారికి తీర్మానములు పంపబడును. కాబట్టి తీవ్రమైన గాడ్పు బెందలని గాని, ప్రయాణ సౌకర్యములు సరిగా లేవని గాని, పాటింపక శ్రమల కోర్చి రైతు లెల్లరు తప్పక దయ చేయ గలందులకు కోరుచున్నాము. ఇట్లు,

అధ్యక్షులు:— 1. జవ్వాది లక్ష్మయ్య, పెనుగొండ.

కార్యదర్శులు:— 2. చలసాని రామయ్య, పోతునూరు. 3. మంగళంపల్లి చంద్రశేఖర్, ఏలూరు

పోతునూరుకు యేలూరు భీమదోలు స్టేషనులలో దిగి బండిమీద రావచ్చును బస్‌మీద వచ్చువారు గుండుగొలను వంతెన వద్ద దిగవలయును గుండుగొల్లునుంచి బండ్లు యేర్పాటు చేయబడినవి భోజనవసతులు కూడా యేర్పాటు చేయబడును.

అఖండగౌతమీ పుష్కరోత్సవములు

విజ్ఞానసభలు - రాజమహేంద్రవరము

బసలు, భోజనములు ఏర్పాట్లనుగురించి

పుష్కరమునకు వచ్చేజనుల ఉపయోగంనిమిత్తం విజ్ఞానసభవారు యీక్రింద నిదూరించిన యేర్పాట్లు, రాజమండ్రి సీతంపేటలో చేసియున్నారు. వంటరిగా నుండదలచినవారికి విడిగా గదులు (అద్దెరోజుకు రు 2/-) కుటుంబములతో నుండదలచినవారికి 2 గదులు 1 వసారాతోకూడిన వాటా (అద్దెరోజుకు రు 4/-) భోజనసదుపాయములు వేరుగా అచ్చటనే చేయబడియున్నవి.

బోర్డింగు లాడ్జింగు సదుపాయములు కావలసినవారు ముందుగా వైకంయావత్తు పంపించి రిజర్వు చేసుకోవలయుటుంది. తబిక్కిల్లకై శెక్రటరీగారిని తెలుసుకోవలసియుంటుంది.

సూచ: విజ్ఞానసభలవిషయమైన పనికి సహాయపడగలందులకున్న గౌతమీ విద్యాపీఠ మను పేరుతో సంస్థను స్థాపించుటకు ప్రయత్నించుటకున్ను విజ్ఞానసభవారు యీయేర్పాట్లను చేసియున్నారు. కాబట్టి దయయుంచి యెల్లరున్నూ పేర్లూటిక్కట్లను (రు 10/-) గాని రెలిగేటు టిక్కెట్లనుగాని (రు 5/-) పుచ్చుకొనిన్నీ యీఉద్యమములను జయప్రదముగా జరిపించి తోడ్పడగలందులకు మిక్కిలి కోరడమైనది.

కాంప్రేగుల జగన్నాథరావు, గోపాలరావు,

శెక్రటరీ & ట్రజరరు.

మిక్కిలి కృతజ్ఞులనై యున్నాను!

★

నెం. 6 ఆలందూర్ రోడు,

సైదాపేట, 5-4-1944

వాన్‌గార్డు యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,

309-309, లింగిచెట్టివీధి, జి. టి. మదరాసు.

మహాశయా,

చనిపోయిన నాభర్త మహమ్మద్ కుత్‌బుద్దీన్ జీవితబీమావిషయములో నా క్లెయిమును అతిశీఘ్రముగా పరిష్కరించినందులకుగాను మీయెడల నేను మిక్కిలి కృతజ్ఞురాలనై యున్నాను.

నేను కోగితములు పంపిన వారములోపుగానే నా క్లెయిమును పరిష్కరించినందులకు యెంతో కృతజ్ఞురాలను. నా ప్రస్తుతస్థితిలో మీ క్లెయిము పరిష్కారము నా కెంత సహాయకారిగా వుపకరించినదో వేరే చెప్పనక్కరలేదు.

నాభర్త జీవితబీమాపాలిసీల పరిష్కారములలో మీ కంపెనీయే మొట్టమొదటిదని తెలియజేయుచున్నాను. ఇట్లు,

శ్రీమతి ముంతాజ్ బీగం.

★

వాన్‌గార్డు ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

309-309, లింగిచెట్టివీధి, మదరాసు

బ్రాంచీలు: బెంగుళూరు - త్రిచీ - యెర్నాకులం.

N. P. B. V. 6.

Godrej Vatni

గోద్రెజ్ వత్ని

(మార్కు)

టాయిలెట్ సబ్బులు

మిక్కిలి సరసమైన ఖరీదు. బిళ్ల చిదరి తుసకవరదు మనోహ్లాదకరము గాను, సువాసనగాను నిలిచియుండును. (అతిఖరీదైనదిగూడ దొరకును.)

అది సాటిలేని విలువగల స్వదేశీ సబ్బు.

గోద్రెజ్ సోప్స్, లిమిటెడ్. మద్రాసు (164, క్రాస్వే); కోయంబత్తూరు (3, కామన్‌స్ట్రీట్).

ఆంధ్రరత్న స్మారక చిహ్నాన్ని నిర్మాణము

రు 3,000/- కు విరాళములు

చీరాల, మే 27:

కీ॥ శే॥ శ్రీ 'ఆంధ్రరత్న' దుగ్గిరాలగోపాలకృష్ణయ్యగారి చే స్థాపించబడిన శ్రీ మదాంధ్ర విద్యాపీఠగోష్ఠివారి వార్షికసభ శ్రీ ఆంధ్రరత్న జయంతి పుణ్యదినసమున నిన్నటిరోజున ఈ వూరిలో శ్రీయుత చీరాల సుందర కామయ్యగారి కుమారుడు వెంకట్రావుపంతులుగారి భవనమునందు జరిగెను. సభకు బ్రహ్మశ్రీ గుమ్మడిదల వెంకటసుబ్బారావుగారు అధ్యక్షత వహించిరి. సభప్రారంభమునుండి సభాధ్యక్షులు శ్రీ సుబ్బారావుగారు గత సాలుసరి నివేదికను జదివిరి. గోష్ఠిసంఘముయొక్క ఆంతరంగిక వ్యవహారముల ఆర్థికవిషయముల చర్చించిన పిమ్మట రామనగరులో యిళ్ల స్థలములకు యెంతమంది దరఖాస్తులు వచ్చినవనియు, గోష్ఠి నిర్మాణకార్యక్రమమునకుగాను ఒక రామాలయము, ధర్మసత్రము, రెండు కుటీరములు, ఒక తులసికోట, శ్రీ ఆంధ్రరత్న శిలావిగ్రహము, చీరాలపేరాల మ్యునిసిపల్ విజయనూచకమగు నొక విజయ (ధ్వజ) స్తంభమును, తెనుగున గోపాలకృష్ణుని చరిత్రయు, ఆంధ్రాంగ్లములో ఆతని రచనలు, ఉపన్యాసములను గ్రంథ ప్రచురణచేయుట, గోష్ఠి విద్యాలయము, గ్రంథాలయము, ఇందుకై శ్రీ ఆంధ్రరత్న స్మారకనిధి యను పేర వెంటనే పదివేల రూపాయలు వసూలు చేయుటకు తగు ఏర్పాట్లు గావింపబడవలెననియు చెప్పుచూ, మూలనిధి వసూలుకుగాను తా మింతవరకు చేసిన ప్రయత్నములను, తమకు చేకిన వాగ్దానములను సభవారికి యెరుకపరచిరి.

సభవారు అధ్యక్షుని నివేదికను, జమాఖర్చు పట్టీని అంగీకరించుచూ, ఆంధ్రరత్ననిధి వసూలువిషయమును దోమిలా జరుగనున్న ఆంధ్రరత్న స్మారకసంఘ సమావేశమునాటికి వదిలివేసిరి.

ఆంధ్రరత్న స్మారకసంఘ సభ

అనంతరం అచ్చటనే శ్రీ 'ఆంధ్రరత్న' స్మారకసంఘసభ శ్రీయుత 'రావుబహద్దూర్' జాగర్లమూడి కుప్పస్వామి చౌదరిగారి అధ్యక్షతను జరిగినది. ప్రథమమున అధ్యక్షులవారు సభ సమావేశకారణములను దెల్పి ఆంధ్రరత్నముయొక్క సుగుణములను సామర్థ్యములను ప్రశంసించి వారి స్మారకనిర్మాణము త్వరలో పూర్తిచేయుట అందరకర్తవ్యమనియు, 16 సంవత్సరములు ఈ విషయములో సుస్తీ జరిగి కాదనినపని కాలేదనియు ఈనాటిసభలో కర్తవ్యాంశము నిర్ణయించి తీరవలెనని పట్టుబట్టిరి. అందరును ఈ విషయములో శ్రద్ధవహించవలెనని మృదుమధురముగ ఉపన్యాసము గావించిరి. స్మారకనిధి వసూలుచేయుటను గురించి అనేక చర్చలు జరిగినవి. మాటలు తీర్మానములుగాక కార్యకలాపము ప్రారంభింపవలెనని అధ్యక్షులవారు కోరిరి. అంతట సభలో కొన్ని విరాళ వాగ్దానములు గావింపబడెను. శ్రీ ఆంధ్రరత్న స్మారకనిధికిగాను యీ దినమ విరాళములు వాగ్దానము చేయబడినట్లు తెలియుచున్నది. ఇప్పటికి దాదాపు 3,000 రూపాయల వాగ్దానం గావింపబడినట్లు తెలియుచున్నది.

చెంచుపాఠశాలోపాధ్యాయుల సభ

మార్కాపురం:— కంభం, మార్కాపురం తాలూకాల చెంచుపాఠశాలల ఉపాధ్యాయుల సభ స్థానిక పురపాలక సంఘాధ్యక్షులు పాలుట్ల విశ్వనాథరావుగారి అధ్యక్షతను జరిగింది. సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు సి. వెంకట నరసయ్య, కంభం సీనియర్ ఇన్‌స్పెక్టరు యం. కృష్ణమాచార్య, గజ్జలకొండ విద్వాన్ సీతారామశాస్త్రి, డి. సుబ్బారాయుడుగార్లు ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ విషయముల గురించి వుపన్యసించిరి. జిల్లా అటవీ శాఖాధికారి వెంకట రమణగారు చెంచు విద్యార్థులకు రెండుపూటలు భోజనము నిచ్చు విషయమై అధికారులకు సిఫార్సు చేయుదుమని చెప్పిరి.

చెన్నరాష్ట్రీయ పోలీసు సర్వర్ల సమావేశం

పశ్చిమ గోదావరిజిల్లా బోర్డు అధ్యక్షులు గ్రంథి వెంకటరెడ్డిగారి అధ్యక్షతను చెన్నరాష్ట్రీయ సివిల్ కోర్టు ప్రోసెస్ సర్వర్ల సభ భీమవరంలో జయప్రదంగా జరిగింది. నడూరి గున్నేశ్వరరావు పంతులుగారు సభ ప్రారంభోత్సవము జరిపిరి.

ఆంధ్రక్రైస్తవ ఫెడరేషను

తెనాలితాలూకా ఆంధ్రా క్రైస్తవ ఫెడరేషనువారు ఆంధ్రరాష్ట్ర ఆగ్గనైజింగు కార్యదర్శి ఆర్. జయరావుగారి అధ్యక్షతను జరిగినది. నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. జి. ఆనంద రావుగారు అధ్యక్షు[illegible] పీటరుగారు కార్యదర్శి, [illegible] గారు కోశాధికారి.

గుంటూరుజిల్లా మిల్లు యజమానులసంఘ సభ

బియ్యపు గరిష్ఠధరల మార్పుకు కలెక్టరుగారికి విన్నపము

చీరాల, మే 26:

గుంటూరుజిల్లా మిల్లుయజమానుల సంఘమువారి స్థానికంగుకమిటీసభ నిన్నసాయంకాలము ఊటుకూరి రామయ్యశ్రేష్ఠిగారింట్లో, గుంటూరు మునిసిపల్ వైస్‌మన్ రావుబహదూర్ తెల్లాకుల జాలయ్యగారి అధ్యక్షతను జరిగినది. కలెక్టరుగారు యిచ్చిన బియ్యపు గరిష్ఠ ధరలను నిర్ణయించుచూ జారీచేసిన ఉత్తరవులమీద తీవ్ర చర్చ జరిగెను. పైన ఉత్తరవును తిరిగి మార్చు, మిల్లుయజమానులకు బియ్యపు బస్తాతో కాక అమ్మి బియ్యముమీద న్యాయమైన లాభమునుమట్లు చేయవలసిన దని కలెక్టరుగారిని కోరిరి. తరువాత ఈ క్రిందితీర్మానములు ఆమోదించబడెను.

1 "గుంటూరుజిల్లా కలెక్టరుగారిచే యిటీవల రివైజుచేయబడిన భాస్యం బియ్యం రేట్లమీద ఈసభవారు ఈ క్రింది అభిప్రాయములు తెలియజేయుచున్నారు. రు 10-4-0 కు బరువు రు 11-1-0 లు ధాన్యంరేటు నిర్ధారణ చేసినందుకు బస్తా 1 కి 0-13-0 (మణుగు 1 కి 0-6-6) పెంచి లోగడ బియ్యము రేటుయొక్క మిల్లురేటు రు 24-3-9 (సేల్సుటాక్సు వున్నదానిని) ప్రస్తుతం గోతం, సేల్సుటాక్సు 8-3-3, రు 24-9-0 అని పెంచినట్లు చూపబడిన. కాని వెనకటిరేటుకు తక్కువ అయినదే కాని పెంచినదిలేదు. అందువల్ల ధాన్యము బియ్యముగా చేసి సప్లయిచేసినందువల్ల లాభము లేక వర్కింగుచార్జీఖర్చులకు గూడ చాలని పరిస్థితులు యేర్పడుపబడినవనీ, బియ్యంరేటు రివైజు చేసి, మిల్లువర్తకులకు నష్టములేని విధానములను అవలంబింపవలసినదిగా శ్రీ కలెక్టరుగారిని కోరుచూ తీర్మానించబడినది.

(2) రేపనింగుకు బియ్యము తయారు చేసియిచ్చు రేటుకంటె ధాన్యం కొనుగోలు అధికారిగారు యిచ్చు రేటు మణుగు 1 కి 0-1-3 తక్కువ యిచ్చుటయు, మరియు ధాన్యం కొనుగోలు అధికారిగారిచే చెలామణి రైలులో చేర్చి లోడింగుచేయుటకు మొత్తము 1 కి 0-1-0 జాస్తి అగుటవల్లను, మొత్తం బస్తా 1 కి 0-6-9 తక్కువ వచ్చుటవల్లను, కర్కింగుచార్జీ లేకపోగా, ఉపరి నష్టపడవలసి వచ్చుచున్నదనిన్నీ, బియ్యం రేట్లు రివైజు చేయవలసినదిగా కోరుటకు తీర్మానించబడినది.

(3) మిల్లు వర్తకులు ధాన్యము, బియ్యము నిలవచేయుటకు కావలసిన పెట్టుబడిమొత్తమునకు అయ్యే వడ్డీలు, యితర ఖర్చులు, మిల్లులో కట్టుబడి చేసే పెద్ద పెద్ద మొత్తములు వ్యయపరచినందున, తగిన రెమ్యూనరేషన్ వస్తువులకు గవర్నమెంటువారిచే నిర్ధారణ చేయబడిన లాభముల నుంచి, తగిన బియ్యపు కోటాను నిర్ణయించి, మిల్లులకు కూడ యిప్పించవలసినదని కోరుచూ తీర్మానించబడినది.

(4) గుంటూరు జిల్లాలో పండునట్టి వరిపంట జిల్లా ప్రజలకు కొత్తపంట వచ్చువరకు చాలని పరిస్థితులు ఏర్పడినవిగాన యితర జిల్లాలకు బియ్యపు ఎగుమతిని నిషేధించి, జిల్లాప్రజలకు తిండి కరువు లేకుండ చేయవలయునని గవర్నమెంటువారిని కోరుచు తీర్మానించబడినది.

సభ అయినతర్వాత సభ్యులు వాడరేవుకు వెళ్లి, అచట శ్రీయుత టి. భాస్కరరావు ఐ. సి. యస్. (గుంటూరుజిల్లా కలెక్టరుగారు) గారిని కలసి, వారికి పై తీర్మానములను యిచ్చి, తమ లెఖ్ఖలతో వారికి తేటతెల్ల మగునట్లు చెప్పి, వారి కోర్కెలను తీర్చుమని కలెక్టరుగారిని ప్రార్థించిరి. కలెక్టరుగారు చెప్పినది జాగ్రత్తగ విని, విషయములు పరిశీలించిన తరువాత, తనకు చేతనైన సాయముచేసెదనని చెప్పిరి

నిన్నటి దినమున సభ్యులకు ఈ ఊరి బియ్యపుమిల్లు యజమానులసంఘ కార్యదర్శిగారగు ఊటుకూరి రామయ్యశ్రేష్ఠిగారు తేనీటి విందును, రాత్రికి భోజనమును గావించిరి.

శ్రీకాకుళంలో పంచదారకరువు

సుమారు పదిరోజులుగా ఏ దుకాణంలోనూ చక్కెర దొరకడంలేదు. కాఫీ హోటల్సు వారంరోజులుగా మూయబడియున్నవి. చీపురుపల్లి, టెక్కలి, కళింగపట్నం, పలాసా మొదలగు లోటు తాలూకాలలో బియ్యం బ్లాకుమార్కెటు పెరిగిపోయింది. రూపాయికి 1½ శేరు బియ్యంకంటె ఎక్కువ దొరకవు. ఈ పట్నంలోమాత్రం బియ్యం రేషనింగు నెల 8 మాసాలుగా జయప్రదంగా సాగుతూవుంది. కాని బియ్యం మాత్రం రకరకాలుగా వుంటూవున్నాయి.

ఈ వూరికి 4 మైళ్లలో వున్న గూడెం గ్రామం సాహుకార్లు ఇద్దరు చెరి ఒకవుట్టెడుధాన్యం పర్మిటులేకుండా ఇచటికి తెచ్చి మరపట్టించినారను నేరంక్రింద స్థానిక ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారు విచారించి చెరి 15 రూపాయలు జుర్మానా విధించిరి.

హోటళ్లలో ఆధరువుల హద్దు

మూడింటికి మించరాదని మద్రాసుప్రభుత్వ వుత్తర్వు

మదరాసు, మే 29:

మదరాసుప్రభుత్వ ప్రకటన యీరాత్రి తెలుపుతోంది: ఈ రాష్ట్రపు హోటళ్లలో వడ్డించే వంటకాలకు యింతవరకు ఎట్టి పరిమితి లేదు. ఢిల్లీ బొంబాయి రాష్ట్రాలలో అట్టి పరిమితి ఏర్పరచడంవల్ల ప్రయోజనం ఉన్నట్లు యీ రాష్ట్రప్రభుత్వం తెలుసుకొని యిక్కడకూడా ఆ విధానం అమలుజరుప తలపెట్టినారు. దీనిప్రకారం ఒక భోజనంలో ఆదరువులు మూడింటికన్నా హెచ్చు ఉండరాదు.

డా॥ బి. బి. జేగారు

ఉదకమండలం, మే 29:

మదరాసు గవర్నరుగారు రాబోవు ఆగస్టు 24 వ తేదీని మదరాసు విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవమునకు అధ్యక్షతను వహిస్తారు. డా॥ బి. బి. జేగారు తాత్కాలిక పబ్లికు ఇన్‌స్ట్రక్షను డైరెక్టరు స్థానతోపన్యాస మొసగుటకు అంగీకరించియున్నారు. అ. ప్రె.

భారతవిద్యార్థికాంగ్రెసు మద్రాసు శాఖస్థాపన

మదరాసు, మే 29:

భారత విద్యార్థి కాంగ్రెసుయొక్క మద్రాసుశాఖను స్థాపించేందుకై ఈ నెల 23 వ తేదీ జాతీయవిద్యార్థులు సభచేసి మద్రాసునగరానికి తాత్కాలికంగా ఒక కమిటీని ఏర్పాటుచేశారు ఈ కమిటీకి యం. యస్. అప్పారావుగారు కన్వీనరు. త్యాగరాయనగర్ పాండిబజార్ 14/80 నెంబరు యింటిలో తాత్కాలికంగా ఈ సంఘకార్యాలయం ఏర్పరచబడింది ఇతర వివరాలకు కార్యాలయంవద్ద సాయంత్రం 4-7 గం. మధ్య కార్యదర్శిని కలుసుకోవచ్చునని తెలుపుతున్నారు.

మదరాసు ధరలు

మదరాసు, మే 30:

పేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుకోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిలీవరీమెం 68-3-0: 69-0-0 పేరుపెనగబూచె (ఇంగ్లీషు కాంది 500 పౌను గంది) 1 కి తెక్కురకం 155-0-0 156-0-0 ఎక్సుపెల్లర్ కేల్స్‌టాక్సుతో సహా 162-0-0 పెంకాయమాచె 38 పౌనుగందబ్సా 1 కి 17-6-9 కొబ్బరికాయలు (ఏలేరు రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు వర్ ఇంగ్లీషు కాంది 500 పౌనుగలది 11 వ రకం 204-0-0

చక్కెర: కాన్పూరు 45-12-9. 48-14-3 బంగారు, పెండి: పచరను 1 కి (చిల్లరధర) 51-11-0 పెట్లాబంగారు తులం 74-14-0: పీచుపెండి తులము 100 కి (రెడ) 134-0-0: తులంపెండి 1 కి 1-6-0.

సేల్సుటాక్సు, ప్రత్యేకం.

లోహపు మార్కెటు: ఇనుము కమ్మిపీలలు 1" రు. 1-0-0: 2" నుండి 3" పౌను 1 కి 0-12-0 3" నుండి 6" పౌను 0-12-0: ఇనుము కొయ్యమర చీలలు షిలింగు 1 కి 2-12-0: 4-8-0 చేతి పంపులు నెం. 2 34-0-0 ఇంగ్లీషు. చేతిపంపులు ఇండియను రకము 26-0-0: గొట్టపుతూలు పంపులు 1¼" 1½" 12-0-0. కుళాయిల ఇత్తడి మూతలు ½" 2-0-0. కుళాయిల ఇత్తడిమూతలు ¾" 2-12-0 యం. యస్. తక్కు చదరపు పట్టెలు (హండ్రెడ్ వెయిటు) 18-0-0. 60-0-0: తక్కు యిరుసు కడ్డీలు 60-0-0. ఎం. ఎస్. రౌండు రేకులు ¼" 25-0-0. ⅜" 20 నుండి 25 ½" 17 నుండి 25: తక్కు రేకులు 4" × 2" × 2" 13 రేకులకట్ట 50-0-0: మలాము రేకు 26 బి. డబ్ల్యు. జి. 60-0-0 24 బి. డబ్ల్యు. జి. 55-0-0. 22 బి. డబ్ల్యు. జి. 55-0-0: మలాము తీగెలు 16 నుండి 18 వరకు 200-0-0. మలాము తీగెలు 20 నుండి 22 వరకు 300-0-0. 350-0-0: యం. యస్. అడ్డగడియములు మరలు 1 పౌ ⅜" 1-4-0. ½" పైగ 1-0-0: ఇత్తడి. గుండ్రని కడ్డీలు ¼" నుండి ⅜" 2-8-0 యల్. బి. ¼" పైగా 2-12-0.

బొంబాయి ధరలు

బొంబాయి, మే 30:

జరిలా ప్రతి	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
జూలై	433-0	432-0
సెప్టెంబరు	444-0	442-12
పెండి హాజరు	132-0	132-6
,, పెటిక్కెంటబుటువాడా	131-0	131-6
బంగారు హాజరు	74-6	74 5
,, పెటిక్కెంటబుటువాడా	74-6	74 5
పచరను	51-8	51-4

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే 29:

న్యూయార్కు ప్రత్తి: జూలై 20.84/20.84 అక్టోబరు 20.20/20.20: డిశెంబరు 19.96 19.56 జనవరి 19 90/19 90 మార్చి 19.76/19.76 మే 19.56/19.57

మిడ్లింగ్ హాజరు 21.79

జూలై	(గరిష్ఠధర)	20 84
	(కనిష్ఠధర)	20-80

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20.80
నేటి ముగింపు వెల	20.84

నిరుపయోగం

మద్రాసు కాంగ్రెసు వాదుల సమావేశం

ఆత్మకూరి గోవిందాచార్యులుగారి అభిప్రాయం

తాడేపల్లిగూడెం, మే 29: రుక్మిణీ లక్ష్మీపతి, కె కోటిరెడ్డిగార్లు ఏర్పాటు చేయదలచిన కాంగ్రెసువాదుల సమావేశం నిరుపయోగం అనీ, పరిస్థితుల గమనించి, రాజకీయవ్యవహార విషయముల పై స్వతంత్రంగా ఆలోచించి నిర్ణయించగల స్థితిలో గాంధీజీ ఉండగా, వారి అనుచరులు సమావేశం ఎందుకు అవసరమైందో బోధకావడంలేదు. వారి భావాలను మార్చ ప్రయత్నించడం రాజకీయంగా ఘోరతప్పిదమగును. ఈ సమావేశం ఉపయోగకరంగా ఉంటానికి బదులు అనవసరమైన వాదోపవాదనలకు లేవనెత్తుతుంది. గాంధీజీ యభిప్రాయములను తెలుసుకొనే వరకూ ఈ సమావేశాన్ని నిలుపుదల చేయడం మంచిదని ఆత్మకూరు గోవిందాచార్యులుగారు ప్రకటించుచున్నారు.

బళ్లారిఫారెస్టుగార్డు ఆత్మహత్య

బళ్ళారి, మే 27:

తాలూకా కడేరిలో ఫారెస్టు గార్డుగా పని చేస్తూవున్న చంద్రశేఖరప్ప అను నతడు తాలూకాఫీసు వెనకాతల ఒక కెట్టురు వుతీసుకొని వ్రేలాడుచుండెను. పోలీసువారు విచారణ జరిపి. పంచాయితీదార్లు విచారించి, అనుమానాస్పదమగు పరిస్థితులలో మరణించెనని తీర్పు చెప్పిరి గత రాత్రి చంద్రశేఖరప్ప తల్లి అతనికి అన్నం తీసుకొని వెళ్లెననియు అప్పుడతడు ఖుషాగానే యుండెననియు తెలియుచున్నది.

బీహారు కాంగ్రెసువాదుల సమావేశము

పాట్నా, మే 29:

ప్రస్తుత పరిస్థితులనుగూర్చి యిష్టాగోష్ఠిగా చర్చించుటకు జూను 7 వ తేదీన రాష్ట్రమునందలి కాంగ్రెసు మహాసభ ప్రతినిధుల సభ పాట్నాలో జరుగునని మాజీ ప్రధాని యగు సిన్హా మున్నగు బీహారు కాంగ్రెసు ప్రముఖులు ఒక నోటీసు జారీచేసియున్నారు. అ. ప్రె.

పూండి రిజర్వాయరు ప్రారంభోత్సవం

మదరాసు, మే 30:

పూండి రిజర్వాయరు ప్రారంభోత్సవమును మదరాసు గవర్నరుగారు జూను 14 వ తేదీని జరుపుతారని తెలుస్తున్నది.

మలయ మారుతము వలె నేదదీర్చి, శరత్కాలపు చంద్రుని వలె చల్లదనం కల్గించును.

శ్రీవిస్ అమృతాంజనమునకు అనేక సంవత్సరాల పరిశోధనాఫలితంగా తయారు చేయబడినది. తలపెంట్రుకలను అందముగా పెంచును. వెంట్రుకలను తుమ్మెద రెక్కలవలె నల్లపరచును. మెదడుతో పనిచేయువారికి వరప్రసాదము.

ఎస్. విశ్వనాథం అండ్ కంపెనీ,

44 బందరువీధి, మద్రాసు.

LOVE LETTERS

Confidential correspondence between two souls. A rare collection of 23 private Letters of Love and Romance. Best booklet for lovers. Price Rs. 1/4- postage -/4/- 7(2-56)

KARTAR SINGH ATISH,

59, Lal Chauk, LAHORE.



2880 Victims a day!

by MALARIA

MALARIDOL

మలేరిడాల్

మలేరియా, తలనొప్పి, జ్వరము, నాడీబ్యాధి నివారణ చేయును. 2,27,100,500,1000 బిళ్లల ప్యాకింగులో కిమ్మత్తు అందరివద్ద దొరుకును.

JAMBU & CO. TNAGAR MADRAS

నవయౌవనము

ధాతుపుష్టికి, జామశక్తి రమణనివిలాసిధి యుక్తసైనమందు కార్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. డబ్బా రు. 1. మదనమంజరీఫార్మసీ, 184, సైదాపేటజాలారు, మద్రాసు. ఏలూరు:—రావుస్ మెడికల్ స్టోర్సు. రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కం., మెయిన్‌రోడ్డు. పాలకొల్లు:—జాంకీ ట్రేడింగు కంపెని. తాడికొండ:—నేటివు డాక్టర్, పానకాలుగారు. బళ్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్లిబజారు. తిరుపతి:—త్రిలింగ మెడికల్ స్టోర్సు, గాంధిరోడ్ ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

హిందూస్తాన్ సాతీ

ఆహారము

HINDUSTHAN MISCELLANY,

11 A Ratan Neogi Lane, Calcutta.

"స్టార్ రంగూన్ డైమండ్లు"

ఇతర డైమెండ్లకంటె మేలైనవి.

ఏ. సుబ్బరాయులుచెట్టి,

షరాఫ్ మర్చంట్,

బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.

షరాపు లందరివద్ద దొరకును.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G[illegible] Madras.